సాక్షి 24|7

కర్నూలు

బుధవారం 3-1-2018



మౌజన్ హత్య కిరాతకం

- మతతత్వవాదుల ఆటలు సాగనివ్వం
- కర్నూలులో కదంతొక్కిన ముస్లింలు
- భారీ ర్యాలీ.. కలెక్టరేట్ వద్ద నిరసన
- పలువురి సంఘీభావం

వివరాలు 2లో



ఘటనా స్థలంలో చెల్లాచెదురుగా పడిఉన్న మృతదేహాలు, క్షతగాత్రులు



ప్రమాద ఊహాచిత్రం

మృతులు వీరే



కోటేకల్ కర్రెమ్మ(ఫైల్)



బోయ అంజనమ్మ(ఫైల్)



ఆటో డ్రైవర్ భీమలింగారెడ్డి (ఫైల్)



బనవాసిఫారం ఖాదర్‌బాషా(ఫైల్)

మలుపులో.. మహా విషాదం

- టాటా ఏస్ వాహనాన్ని ఢీకొన్న కంటైనర్
- నలుగురు దుర్మరణం
- 11 మందికి గాయాలు
- కోటేకల్ కొండల మలుపులో ఘటన

వారంతా వివిధ పనులపై బయలుదేరారు. సమయానికి టాటా ఏస్ వాహనం రావడంతో అందులో ఎక్కారు. ఆ వాహనం ఎమ్మిగనూరు నుంచి ఆదోనికి వెళ్తోంది. కోటేకల్ కొండల మలుపులో ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా కుదుపు.. ఏం జరుగుతోందో ప్రయాణికులు తెలుసుకునేలోపే కంటైనర్ లారీ వచ్చి ఢీకొట్టింది. అదే వేగంతో రోడ్డుపక్కనున్న కల్వర్టు గుంతలోకి దూసుకెళ్లింది. ఈ ఘోర ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే చనిపోయారు. 11 మందికి తీవ్రగాయాలయ్యాయి.

వివరాలు 2లో ▶

నిరసనలు.. నిలదీతలు



గ్రామానికి తారురోడ్డు కోసం ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా పట్టించుకోలేదంటూ పెట్రోల్ బాటిళ్లతో వచ్చి అధికారులతో వాగ్వాదానికి దిగిన తుగ్గలి మండలం పెండేకల్లు గ్రామస్తులు

- ఐదో విడత జన్మభూమి ప్రారంభం తీరిదీ..
- ఆదోని 22వ వార్డు, పెండేకల్లులో సభల బహిష్కరణ
- పలుచోట్ల జనాలు లేక వెలవెల
- హత్తిబెళగల్‌లో ఘర్షణ వాతావరణం
- మరికొన్ని చోట్ల టీడీపీ కార్యక్రమంలా నిర్వహణ

6లో ▶


సంఘటన స్థలంలో పడివున్న టాటా ఏస్ డ్రైవర్ భీమలింగారెడ్డి మృతదేహం


మృతి చెందిన బనవాసిఫారం వాసి ఖాదర్‌బాషా


ఎమ్మిగనూరు ప్రభుత్వాస్పత్రిలోని పోస్టుమార్టం గదిలో కర్రెమ్మ, అంజనమ్మ మృతదేహాలు



టాటా ఏస్ వాహనాన్ని ఢీకొట్టి గుంతలోకి దూసుకెళ్లిన కంటైనర్

మలుపులో మహా విషాదం

ఎమ్మిగనూరు రూరల్:

ఎమ్మిగనూరు మండలం కోటేకల్ గ్రామసమీపంలోని కొండల మలుపు దగ్గర మంగళవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కర్ణాటక రాష్ట్రం ధార్వాడ నుంచి పొక్లెయిన్‌ను తీసుకుని గుంటూరుకు వెళ్తున్న కంటైనర్ లారీ (ఏపీ 16టీఎక్స్ 8339).. ఎమ్మిగనూరు నుంచి ప్రయాణికులతో ఆదోనికి బయలుదేరిన టాటా ఏస్ వాహనాన్ని(ఏపీ02 టీవీ 0771) ఎదురుగా ఢీకొట్టింది. మలుపులో లారీ వేగాన్ని అదుపు చేయలేకపోవడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఢీ కొట్టిన వెంటనే కంటైనర్ పక్కనే ఉన్న కల్వర్టు గుంతలోకి పడిపోయింది. ఈ ప్రమాదంలో టాటా ఏస్ వాహనంలో ప్రయాణిస్తున్న కోటేకల్‌కు చెందిన హరిజన కర్రెమ్మ(58), బోయ అంజినమ్మ(50), బనవాసి ఫారానికి చెందిన ఖాదర్ బాషా(45), డ్రైవర్ భీమలింగారెడ్డి(37) అక్కడికక్కడే మృతి చెందారు. అంజనయ్య, శివరామాచారి, సాల్మన్‌రాజు, అన్వర్‌బాషా, ఈరన్న, శివమ్మ, జయమ్మ, నూర్‌మహమ్మద్, విజయలక్ష్మి, దేవదాస్, ఉపాధ్యాయుడు ప్రభుదాస్ తీవ్రంగా గాయపడ్డారు. వీరంతా వివిధ ప్రాంతాలకు చెందినవారు. క్షతగాత్రులను వెంటనే పోలీసు రోడ్ సేఫ్టీవాహనం, 108 అంబులెన్స్‌లో చికిత్స కోసం ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సీఐ జీ.ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఆదోని డీఎస్పీ అంకినీడు ప్రసాద్ కూడా హుటాహుటిన ప్రమాద స్థలానికి వచ్చారు. వాహనంలో ముందు కూర్చొని ప్రాణాలతో బయటపడిన ఉపాధ్యాయుడు ప్రభుదాసుతో ప్రమాద తీరును అడిగి తెలుసుకున్నారు. వాహన డ్రైవర్ మృతదేహం స్టీరింగ్ దగ్గర ఇరుక్కుపోవటంతో పోలీసులు, స్థానికులు కలసి డోర్ తొలగించి బయటకు తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు సీఐ ప్రసాద్ తెలిపారు.


కోటేకల్ కర్రెమ్మ మృతదేహం దగ్గర రోదిస్తున్న బంధువులు

ముంబాయికి వలస వెళ్తూ..

కోటేకల్ గ్రామానికి చెందిన హరిజన కర్రెమ్మ సోమవారం నూతన సంవత్సర వేడుకలు చేసుకుంది. రెండు రోజుల తరువాత వెళ్దువులే అని కుటుంబ సభ్యులు చెప్పినా వినకుండా ముంబాయికి బతుకు దెరువుకోసం బయలుదేరింది. తల్లిని రైలు ఎక్కించేందుకు కుమారుడు దేవదాస్ కూడా ఆ వాహనంలోనే ఆదోనికి బయలుదేరాడు. ప్రమాదంలో తలకు తీవ్ర గాయం కావటంతో కర్రెమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. కుమారుడు దేవదాసుకు తీవ్రగాయాలయ్యాయి.

బాధితులను పరామర్శించిన నేతలు

క్షతగాత్రులను, మృతుల కుటుంబ సభ్యులను ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీపీ వాల్మీకి శంకరయ్య, నాయకులు పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ఖర్చుల కోసం మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి ఆర్థిక సాయం అందించారు.


బాధితులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

12 సార్లు రక్తదానం చేసిన భీమలింగారెడ్డి

ఎమ్మిగనూరు పట్టణంలోని ఎస్ఎంటీ కాలనీకి చెందిన టాటా ఏస్ డ్రైవర్ భీమలింగారెడ్డి(38) ఇప్పటి వరకు 12 సార్లు రక్తదానం చేశాడు. బీ–నెగిటివ్ గ్రూప్ రక్తం అవసరమని ఎవరు ఫోన్ చేసినా..ఏ సమయంలోనైనా వెళ్లి ఇచ్చేవాడని స్నేహితులు లక్ష్మణ్‌సాగర్, తిరుమల్ తెలిపారు. వాహనాన్ని ఎమ్మిగనూరు–ఆదోని మధ్య తిప్పేవాడు. భీమలింగారెడ్డి మృతితో భార్య సంధ్య స్పృహతప్పి పడిపోయింది. ఆమెను చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్చారు. ఇతనికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. అలాగే బనవాసిఫారానికి చెందిన ఖాదర్‌బాషాకు భార్య హసమత్‌బాను, నలుగురు సంతానం. ఇతను ఫారంలో చిన్నపాటి హోటల్ పెట్టుకుని జీవనం సాగిస్తుండేవాడు. పనినిమిత్తం ఆదోనికి వెళ్తూ ప్రమాదంలో మృతిచెందాడు. బోయ అంజినమ్మ(50)ది కూడా పేదకుటుంబం. ఈమె కూడా సొంత పని నిమిత్తం ఆదోనికి బయలుదేరి..ప్రమాదానికి బలైంది.

నూతనోత్సాహంతో ప్రజలకు సత్వర న్యాయం

జిల్లా జడ్జి అనుపమ చక్రవర్తి

కర్నూలు(లీగల్): నూతనోత్సాహంతో ప్రజలకు సత్వర న్యాయం అందిద్దామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.అనుపమ చక్రవర్తి అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక న్యాయవాద సంఘ కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా కేకును కట్ చేసి ప్రసంగించారు. సోమవారం కోర్టులకు సెలవుల కారణంగా మంగళవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి న్యాయమూర్తులకు, న్యాయవాదులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కూడా న్యాయమూర్తులు, న్యాయవాదులు సమష్టిగా కృషి చేసి కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి, పి.రఘురాం, ప్రిన్సిపల్ సబ్‌జడ్జి ఎ.మోజేస్, అదనపు సబ్‌జడ్జి గాయత్రిదేవి, లోక్ అదాలత్ జడ్జి ఎంఏ సోమశేఖర్, జూనియర్ సివిల్ జడ్జీలు రాజేంద్రబాబు, గంగాభవాని, ఎం.బాబు, ఆశరాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు నాగలక్ష్మిదేవి, ప్రధాన కార్యదర్శి బాబుసాహెబ్‌తో పాటు కార్యవర్గ సభ్యులు, జూనియర్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

మౌజన్ హత్య కిరాతకం

కర్నూలు (ఓల్డ్‌సిటీ): ‘రాజమండ్రిలో మౌజన్ హత్య కిరాతకం. ఇకమీదట మతతత్వవాదుల ఆటలు సాగనివ్వబోమని, కలసికట్టుగా పోరాడతామని కర్నూలు ముస్లింలు నినదించారు. ఈ మేరకు మంగళవారం వేలాదిమంది ముస్లింలు కర్నూలులోని పాతబస్తీలో ఉన్న ఉమర్ అరబిక్ కళాశాల వద్ద నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమానికి జమైతే ఉల్మా జిల్లా అధ్యక్షుడు మౌలానా అబ్దుల్ మాజిద్ అధ్యక్షత వహించారు. వైఎస్‌ఆర్‌సీపీ కర్నూలు నియోజకవర్గ సమన్వయకర్త హఫీజ్ ఖాన్, కాంగ్రెస్ రాష్ట్ర మైనారిటీసెల్ చైర్మన్ అహ్మద్‌అలీఖాన్, టీడీపీ నేత పర్వేజ్, ఎస్‌డీపీఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్‌వారిస్, అబ్దుల్లాఖాన్, పీఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌లతీఫ్ ఖాద్రి, ప్యాడ్స్ జాతీయ కన్వీనర్ బత్తిన శ్రీనివాసులు, ఆల్ ఇండియా ఇమామ్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు హాఫీజ్ మంజూర్ అహ్మద్, జేవీవీ ప్రెసిడెంట్ రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. అబ్దుల్‌మాజిద్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముస్లింలు, దళితులు, అణగారిన వర్గాలపై దాడులు అధికమయ్యాయన్నారు. అన్నిమతాల వారు ఐక్యంగా నిలిచి దేశంలో మత తత్వవాదుల ఆటలు సాగకుండా చేద్దామని పిలుపునిచ్చారు. హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ శత్రుదేశమైన పాకిస్తాన్‌పై తుపాకీ ఎక్కుపెట్టడంలో ముస్లింలే ముందుంటారని తెలిపారు. అమాయక ప్రజల్ని పొట్టన పెట్టుకునేవాడు ఫిరోన్ (మతగ్రంథాల్లోని క్రూరమైన వ్యక్తి) కంటే గొప్పవాడేమీ కాదని, అంతటి ఫిరోన్‌కే వినాశనం తప్పలేదని ఉదహరించారు. రాజమండ్రి మసీదు మౌజన్‌ను హత్య చేసిన వారిని ఉరి తీయాలి లేదా ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. ఇతర నేతలు మాట్లాడుతూ ముస్లింలు, హిందువులు, క్రైస్తవులు అందరూ శాంతిని కాంక్షించే వారేనన్నారు. అన్నదమ్ముల్లా కలిసి ఉన్న పౌరుల మధ్య ద్వేషాలు పెంచే ప్రస్తుత పాలకులు దేశద్రోహులన్నారు. షాషామ సీద్ ఇమామ్ మౌలానా అబ్దుస్సలాం దువాతో కార్యక్రమం ముగిసింది. అనంతరం ఇన్‌చార్జ్ డీఆర్వో శశిదేవికి వినతి పత్రం సమర్పించారు. సేవాస్తంభ్ జిల్లా అధ్యక్షుడు రోషన్‌అలీ, ఎస్‌డీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఖలీల్‌అహ్మద్, వకీల్, వైఎస్‌ఆర్‌సీపీ సుహేల్‌బాబా తదితరులు పాల్గొన్నారు.




కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శనలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ కర్నూలు సమన్వయకర్త హాఫీజ్‌ఖాన్

అడిగిన వెంటనే బ్రాడ్‌బ్యాండ్ లైన్లు

కర్నూలు (ఓల్డ్‌సిటీ): అడిగిన వెంటనే బ్రాడ్ బ్యాండ్ లైన్లు ఇవ్వనున్నట్లు భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) జనరల్ మేనేజర్ పి.ఎస్.జాన్ తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన ఛాంబరులో విలేకరులతో మాట్లాడారు. నగరంలో ఫ్లెక్సిబిలిటీ అవసరం లేకుండానే కనెక్షన్ ఇవ్వనున్నట్లు చెప్పారు. రాగమయూరి వద్ద ఫైబర్ టు హోమ్ పథకం అమలు చేస్తున్నామన్నారు. ఇరవై ఎనిమిది రోజుల కాలపరిమితితో ప్రవేశపెట్టిన 186 ప్లాన్ ద్వారా 5 జీబీ డాటాతో పాటు అన్ని నెట్‌వర్క్‌లకు అపరిమిత వాయిస్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఏడాది కాలపరిమితి కలిగిన రూ.153 ప్రీపెయిడ్ ప్లాన్‌లో 103 టాక్‌టైమ్ లభిస్తుందన్నారు. దీనిద్వారా బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌కు 15 పైసలు, ఇతర నెట్‌వర్క్‌లకు 40 పైసల చొప్పున టారిఫ్ వర్తిస్తుందని వివరించారు. ల్యాండ్‌లైన్లలో రాత్రి 9 నుంచి ఉదయం 7 గంటల వరకు ఉచితంగా మాట్లాడే అవకాశం గతంలో ఉండేదని, ఈనెల ఒకటో తేదీ నుంచి ఈ వేళలు రాత్రి 10.30 నుంచి ఉదయం ఆరు గంటలుగా మారాయని తెలిపారు. విలేకరుల సమావేశంలో డీజీఎం (ఫైనాన్స్) నర్సింహులు, డీజీఎం అడ్మినిస్ట్రేషన్ నాగరాజరావు, సీఏఓ శర్మ, మార్కెటింగ్ ఏజీఎం శ్రీనునాయక్, ప్రాజెక్ట్ ఎస్‌డీఈలు వెంకటరమణ, రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


బీఎస్ఎన్ఎల్ జీఎం శామ్యూల్‌జాన్

స్వర్గపురి.. మారని స్థితి!

నిధులిచ్చినా శ్మశానాల అభివృద్ధి సున్నా

- 224కు గాను ఒక్కటి పూర్తయితే ఒట్టు
- అడ్డంకిగా మారిన నిబంధనలు

కోవెలకుంట్ల:

పల్లెల్లో శ్మశాన వాటికల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వర్గపురి పథకం.. లక్ష్యాలకు సుదూరంగా కొట్టుమిట్టాడుతోంది. జిల్లాకు సంబంధించి గత నెలాఖరు నాటికి ఒక్కో మండలంలో కనీసం ఒక శ్మశాన వాటికైనా ఈ పథకం కింద అభివృద్ధి చేయాలని లక్ష్యం నిర్దేశించగా ఒక్కటంటే ఒక్కటి కూడా ఆ దిశగా లేకపోవడం దుస్థితికి నిదర్శనం. జిల్లా వ్యాప్తంగా 53 మండలాల్లో స్వర్గపురి పథకానికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులు కేటాయించగా ఇప్పటి వరకు వివిధ మండలాల్లో 14 చోట్ల మాత్రమే అరకొరగా పనులు ప్రారంభించడం గమనార్హం.

కానరాని పురోగతి..

హిందూ, ముస్లిం క్రైస్తవ శ్మశాన వాటికల అభివృద్ధితోపాటు అంతిమ కార్యంలో భాగంగా అక్కడికి వచ్చే ప్రజలకు వసతులు కల్పించేందుకు ఒక్కో శ్మశాన వాటికకు రూ. 8 లక్షలు కేటాయించారు. ఇందులో కూలీలకు రూ. లక్ష పోగా మిగిలింది మెటీరియల్ రూపంలో ఖర్చు చేయాల్సి ఉంది. ఇందులో ఆయా శ్మశాన వాటికలకు ప్రహరీ, ఫ్లాట్‌ఫాం, షెడ్డు, స్నానపు గదులు, డ్రస్సింగ్ గదులు, మంచినీటి సదుపాయం తదితర వసతులు కల్పించాల్సి ఉంది. అయితే ఇందుకోసం విధించిన నిబంధనలు, ఉపాధి హామీ, పంచాయతీరాజ్ అధికారుల మధ్య సమన్వయలోపం పథకం అమలుపై పడింది. టెక్నికల్ అసిస్టెంట్లకు రూ. 2 లక్షల వరకు మాత్రమే చెక్ మెజర్ చేసే అధికారం ఉండడం, నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేపట్టాల్సి ఉండడం, సోషల్ ఆడిట్ సమయంలో తలెత్తే సమస్యల దృష్ట్యా పనుల ప్రారంభంపై ముందు వెనకా ఆలోచిస్తుండడంతో జాప్యం అనివార్యమవుతోంది.

అభివృద్ధి చేయాల్సిన శ్మశాన వాటికలు	291
నిధులు మంజూరు చేసినవి	224
కేటాయించిన నిధులు	రూ.17.84 కోట్లు
కూలీల రూపంలో చేయాల్సిన ఖర్చు	రూ.2.33కోట్లు
మెటీరియల్‌కు చేయాల్సిన ఖర్చు	రూ.15.51 కోట్లు
పనులు ప్రారంభమైన శ్మశాన వాటికలు	14



సొదరదిన్నెలో హిందూ శ్మశానవాటికకు వెళ్లే దారి దుస్థితి

చివరి మజిలీ నరకమే..

స్వర్గపురి పథకం పేరుతో శ్మశాన వాటికల అభివృద్ధికి శ్రీకారం చుట్టినా పనుల్లో ఆశించిన పురోగతి లేకపోవడంతో చివరి మజిలీ నరకంగా మారింది. కొన్ని చోట్ల శ్మశాన వాటికలు ఆక్రమణకు గురికాగా మరికొన్ని చోట్ల ముళ్లపొదలు, రాళ్లగుట్టల కారణంగా మృతదేహాల ఖననానికి కష్టాలు తప్పడం లేదు. కొన్ని గ్రామాల్లో మరుభూమికి వెళ్లే రహదారులు అధ్వానంగా ఉండడంతో అంతిమ యాత్రకు బాధిత కుటుంబీకులు, బంధువుల కష్టాలు వర్ణనాతీతం. మరికొన్ని చోట్ల శ్మశానాలకు ప్రహరీలు లేకపోవడం, గ్రామానికి సుదూరంలో ఉండడంతో పూడ్చిపెట్టిన మృతదేహాలను రాత్రి సమయాల్లో కుక్కలు, నక్కలు వెలికితీస్తుండడంతో మృతుల ఆత్మలు ఘోషిస్తున్నాయి. శ్మశానవాటికల వద్ద స్నానపు గదులు, బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక గదులు లేకపోవడంతో అవస్థలకు గురవుతున్నారు.

8 మండలాల్లో అరకొరగా పనులు..

పథకం కింద ఇప్పటి వరకు 8 మండలాలకు సంబంధించి 14 శ్మశానవాటికల అభివృద్ధి పనులు మాత్రమే ప్రారంభమయ్యాయి. ఇందులో ఆలూరు మండలంలో అత్యధికంగా ఐదు, నందికొట్కూరులో మూడు, నంద్యాల, వెల్దుర్తి, కృష్ణగిరి, దొర్నిపాడు, డోన్, బండి ఆత్మకూరు మండలాల్లో ఒక్కొక్కటి చొప్పున శ్మశాన వాటికల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. కోవెలకుంట్ల మండలంలో ఆరు, సంజామల మండలంలో పది, బనగానపల్లె మండలంలో ఐదు, అవుకు మండలంలో ఒకటి ప్రకారం శ్మశాన వాటికల అభివృద్ధికి నిధులు మంజూరు కాగా వీటితోపాటు జిల్లాలో ఏ ఒక్క చోటా పనులు ప్రారంభం కాకపోవడం గమనార్హం.

శ్మశానవాటికల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి..



కోవెలకుంట్లలో ఎస్సీల శ్మశానవాటికలు ముళ్ల పొదలతో నిండిపోయాయి. దీంతో మృతదేహాలను శ్మశానానికి తరలించాలంటే బంధువులు ఇబ్బందులు పడుతున్నారు.

– వెంకటసుబ్బయ్య, కోవెలకుంట్ల

అన్ని శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాలి..



హిందూ, ముస్లిం, ఎస్సీ తారతమ్యం లేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాలి. ప్రహరీలు, ఇతర వసతులు కల్పించాలి. రహదారులు కూడా బాగు చేయించి ఇబ్బందులు లేకుండా చూడాలి.

– సుబ్బరాయుడు, కోవెలకుంట్ల

సీడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు షోకాజ్ నోటీసులు

కర్నూలు(అగ్రికల్చర్): హెర్బిసైడ్ టాలరెంట్ ట్రైట్ (హెచ్‌టీ బీటీ పత్తి రకం) పత్తి విత్తనాలు మార్కెటింగ్ చేసిన సీడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. కర్నూలులోని గౌతమీ సీడ్, మహలక్ష్మి సీడ్స్, కల్లూరు మండలంలోని శ్రీరామ అగ్రిజెనటిక్‌పై ఇప్పటికే క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. తాజాగా వీటికి వ్యవసాయ కమిషనర్ శివహరినాయక్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కాగా హెచ్‌టీ విత్తనాల కేసులకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకుండా హైకోర్టు నుంచి స్టే తెచ్చినట్లు సమాచారం. గుంటూరు నుంచి వచ్చిన ప్రత్యేక టీములు తనిఖీలు నిర్వహించి దాదాపు 100 టన్నుల హెచ్‌టీ విత్తనాలు, యూనిట్‌లను సీజ్ చేశారు. ఈ విత్తనాల్లో సీపీ–4 ఈపీఎస్‌పీఎస్ అనే ప్రొటీన్ ఉన్నట్లు నిర్ధారించారు. వీటికి కేంద్రం అనుమతివ్వకున్నా జిల్లాలో వేలాది ఎకరాల్లో సాగయ్యాయి. వీటి వల్ల ప్రకృతి వైవిద్యానికి, పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని చెబుతూ ఆ విత్తనాలను ఎక్కడికక్కడ సీజ్ చేస్తున్నారు.

పాత పింఛన్ విధానం సాధించుకుందాం

- 9న జన్మభూమిని బహిష్కరించి ధర్నాలో పాల్గొనండి
- జిల్లా ఎన్జీఓ అసోసియేషన్ అధ్యక్షుడు వీసీహెచ్ వెంగళరెడ్డి పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న వెంగళరెడ్డి

కర్నూలు(అగ్రికల్చర్): సర్కారు మెడలు వంచైనా డిమాండ్లు సాధించుకునేందుకు అన్ని శాఖల ఉద్యోగులు సిద్ధం కావాలని జిల్లా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వీసీహెచ్ వెంగళరెడ్డి పిలుపునిచ్చారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు చేసి పాత విధానం అమలుకు చేసే పోరాటంలో ప్రతి ఒక్కరూ కలసి రావాలని కోరారు. స్థానిక ఎన్‌జీఓ హోమ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం సాధన కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 9న జరిగే ఆందోళన కార్యక్రమాల్లో ఉద్యోగులందరూ పాల్గొనాలన్నారు. 9న జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరించి.. సీపీఎస్ రద్దు, పాత విధానం పునరుద్ధరణ అంజెండాతో కలెక్టరేట్‌తోపాటు అన్ని తాలుకా కేంద్రాల్లో తలపెట్టిన ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఆర్థిక పరిస్థితి బాగా లేదంటూ తప్పించుకోవాలని ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాల్సిందేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జవహర్‌లాల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.రామకృష్ణారెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు దస్తగిరిరెడ్డి, కోశాధికారి పి.రామకృష్ణారెడ్డి, ఇతర జిల్లా నాయకులు సుధాకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, సాంబశివారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కేసీహెచ్ కృష్ణుడు, చంద్రమౌళి, బాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఉద్యోగుల వివరాలు నమోదు చేయండి

- జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ ఆదేశాలు
- తన చాంబర్‌లో ఎస్టీఓల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ట్రెజరీ డీడీ శివార్జున కుమార్

కర్నూలు(అగ్రికల్చర్): గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద వేతనాలు పొందుతున్న ఉద్యోగుల పూర్తి వివరాలను హెచ్‌ఆర్‌ఎం ప్యాకేజీలో నమోదు చేయాలని జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ శివార్జునకుమార్ సూచించారు. ఈ మేరకు మంగళవారం డీడీ.. తన చాంబర్‌లో అన్ని సబ్ ట్రెజరీ అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద జీతాలు తీసుకునే వారు అనేక మంది ఉన్నారని, వీరి పూర్తి వివరాలను హెచ్‌ఆర్‌ఎం ప్యాకేజీలో నమోదు చేస్తేనే వారికి వేతనాలు చెల్లించే అవకాశం ఉందన్నారు. ఎస్టీఓలు ప్రత్యేక చొరవ తీసుకొని వారి సమగ్ర వివరాలు నమోదు చేయాలన్నారు. రైతుల ఇన్‌పుట్ సబ్సిడీ బిల్లులను నిర్లక్ష్యం చేయవద్దన్నారు. బ్యాంకు ఖాతాలు, ఆధార్ నెంబర్లలో తప్పుల కారణంగా వెనక్కు వచ్చిన రైతుల వివరాలను వెంటనే సంబంధిత ఏడీఏ, ఏఓలకు పంపాలని ఆదేశించారు. రైతులను ట్రెజరీల చుట్టు తిప్పుకోకుండా వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. జిల్లాలో 26వేల మంది పెన్షనర్లుండగా ఇప్పటి వరకు 10 వేల మంది డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు పంపారని తెలిపారు. లైఫ్ సర్టిఫికెట్లు పంపడంలో ఉన్న సాంకేతిక సమస్యలు పరిష్కరించాలన్నారు. ట్రెజరీలకు వచ్చిన అన్ని రకాల బిల్లులకు టోకన్ నెంబర్లు ఇచ్చి సిద్ధంగా ఉంచుకోవాలని, అనుమతి వచ్చిన వెంటనే అప్‌లోడ్ చేయాలని సూచించారు. సమావేశంలో ఏడీ సుబ్రమణ్యం, ఏటీఓలు నారాయణస్వామి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పట్టు వీడని ప్రభుత్వం

చెన్నంపల్లి కోటలో కొనసాగుతున్న తవ్వకాలు



తుగ్గలి: మండల పరిధిలోని చెన్నంపల్లి కోటలో చేపట్టిన తవ్వకాలపై అధికారులు పట్టువీడ లేదు. 21 రోజులుగా పెద్ద పెద్ద బండరాళ్ల కింద, కోట బురుజులో తవ్వకాలు జరుపుతూనే ఉన్నారు. ఇప్పటికీ కావిటీ స్కానర్లు, రెసిస్టివిటీ మీటరుతో సర్వే చేయించడంతోపాటు జీఎస్ఐ డైరెక్టర్ మోహన్ కుల్ బృందం కూడా కోటను పరిశీలించింది. కోటలో నిధిని తీసేందుకు ప్రభుత్వం శతవిధాల ప్రయత్నిస్తోంది. ఇంకోవైపు స్వామీజీలు, పురోహితులతో ప్రత్యేక పూజలు, సర్వేలూ కొనసాగుతున్నాయి. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బారెడ్డి, ఆదోని ఆర్డీఓ ఓబులేసు, మైనింగ్ ఏడీ నటరాజ్, తహసీల్దార్ గోపాలరావు, వీఆర్‌ఓ కాశీరంగస్వామి, పోలీసుల పర్యవేక్షణలో తవ్వకాలు జరుగుతున్నాయి. కోటలో సర్వే నిర్వహించేందుకు అత్యాధునిక పరికరాలు వస్తాయని చెబుతున్నా రోజురోజుకు ఆలస్యం జరుగుతోంది. రెండు రోజుల్లో పరికరాలు వచ్చే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. కోటలో ఏముందో తెలియదు కాని గుప్త నిధుల కోసం పురాతన కోటను తవ్వేస్తున్నారన్న విమర్శలు మాత్రం అధికమయ్యాయి.

కర్నూలు | బుధవారం | జనవరి | 3 | 2018

సాక్షి

భవిష్యం

మేషం: వ్యయ ప్రయాసలు. బంధువులతో మాటపట్టింపులు. దేవాలయాలు సందర్శిస్తారు. అనుకోని ఖర్చులు. వృత్తి, వ్యాపారాలలో ఇబ్బందులు.

వృషభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. మిత్రుల నుంచి ధనలాభం. విలువైన వస్తువులు సేకరిస్తారు. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. పనుల్లో జాప్యం జరగవచ్చు. కష్టపడ్డా ఫలితం ఉండదు. కుటుంబ సభ్యులతో విభేదాలు రావచ్చు. వ్యాపార, ఉద్యోగాలు మందకొడిగా సాగే అవకాశం ఉంది.



కర్కాటకం: విద్యార్థులకు అనుకూల సమాచారం. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో ఊహించని లాభాలు. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: మిత్రులతో కలహాలు. కొత్త రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. శుభవార్తలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: సన్నిహితులతో వివాదాలుసర్దుబాటు కాగలవు. ఆర్థికాభివృద్ధి. పనుల్లో పురోగతి. శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి.

ధనుస్సు: మిత్రులతో మాటపట్టింపులు. శ్రమాధిక్యం. పనులు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

మకరం: ఇంటాబయటా అనుకూలం. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగులు సమర్థత చాటుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

కుంభం: వ్యవహారాలలో విజయం. ఆహ్వానాలు రాగలవు. ఆస్తి వివాదాల నుంచి విముక్తి. సంఘంలో గౌరవం. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొత్త అవకాశాలు.

మీనం: మిత్రులతో కలహాలు. దూర ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆలయాల సందర్శన. వ్యాపారులకు ఒత్తిళ్లు. ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

కర్నూలు సేవలు

సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని	ఆది
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

విద్యుత్ ఫిర్యాదులు

సెంట్రల్ సెక్షన్, పవర్ హౌస్	221919, 221918
బళ్లారి రోడ్డు సెక్షన్	250577
ఇండస్ట్రియల్ ఎస్టేట్	233304
బి-క్యాంపు సెక్షన్	229862
ఓల్డ్ టౌన్ సెక్షన్	240276

ఆర్టీసీ ఎంక్వైరీ

కర్నూలు	08518 257082
ఆదోని	08512 253935

కొరియర్ సర్వీసులు

ఏఎన్ఎల్ పార్శిల్సర్వీస్	257289
సిటీ కొరియర్స్, గాంధీ నగర్	227088
డీటీడీసీ హెడ్ ఆఫీస్, న్యూ బస్టాండ్	258534
ఫస్ట్ ఫ్లైట్ కొరియర్స్, కల్లూరు రోడ్	325211
ప్రొఫెషనల్ కొరియర్స్, హెడ్ ఆఫీస్	257236
సంచార్ కొరియర్స్, హెచ్డీసీటీ కాంప్లెక్స్	220917
ది భారత్ కొరియర్స్	99497 61608
ది ఎక్స్ప్రెస్ కొరియర్స్, బళ్లారి రోడ్	325441
వీఆర్ఎల్ కొరియర్స్, పార్క్ రోడ్	93463 43959

గ్యాస్ ఏజెన్సీస్

విజయ గ్యాస్(హెచ్.పి.సి)	220483
వెంకటేశ్వర గ్యాస్ (బిపిసి)	221316
నిర్మల గ్యాస్ (బిపిసి)	240667
పద్మావతి గ్యాస్ (హెచ్పిసి)	271762
భాగ్యలక్ష్మి గ్యాస్ (బిపిసి)	274099
సదానందీశ్వర గ్యాస్ (బిపిసి)	255316

టెలిఫోన్ ఫిర్యాదులు

ఫ్రీకాల్ (కంప్యూటర్ వాయిస్)	198
వెంకటరమణ కాలనీ ఎక్చేంజ్	252198
కలెక్టరేట్ ఎక్చేంజ్	277198
కృష్ణా నగర్ ఎక్చేంజ్	232198
బి-క్యాంప్ ఎక్చేంజ్	272198
హెడ్ పోస్టాఫీసు ఎక్చేంజ్	242198
ఎస్ఏపీ క్యాంపు ఎక్చేంజ్	259198
శ్రీనివాస నగర్ మెయిన్ బ్రాంచ్	228884

తపాలా సేవలు

సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ :	289201, 289202
కర్నూలు హెడ్ పోస్టాఫీస్:	289205
బి క్యాంప్ పోస్టాఫీస్:	289234
ఎన్.ఆర్పేట పోస్టాఫీస్ :	289220
ఎస్ఎపి క్యాంప్ పోస్టాఫీస్:	289244

మున్సిపల్ సర్వీసులు

కమిషనర్	81062 28899
శానిటేషన్	98499 08474
ఇంజనీరింగ్	98499 08473
టౌన్ ప్లానింగ్	98499 08492
హెల్త్ ఆఫీసర్	98499 08482
వాటర్ సప్లై ఫిర్యాదు (పంప్హౌస్)	250107
స్విమ్మింగ్ పూల్(ప్రతి సోమవారం సెలవు)	225419
పురావస్తు ప్రదర్శన శాల (ప్రతిశుక్రవారం సెలవు)	279708

(**సమయం** : ఉ.10.30 నుంచి సా.05.00 వరకు)

ఫంక్షన్ హాల్స్

మెగా సిరి ఫంక్షన్ హాల్, నంద్యాలరోడ్డు, కర్నూలు	9440288849
ఇంపిరియల్ గార్డెన్స్ సుంకేసుల రోడ్, కర్నూలు	9030961373
పరిణయ ఫంక్షన్ హాల్, మౌర్యా ఇన్ కాంప్లెక్స్	224999
బిఎఎస్ ఫంక్షన్ హాల్ (ఎసి),ఎస్టీబిసి కాలేజి ఎదురుగా	225601
దేవి ఫంక్షన్ ప్యారడైజ్, నంద్యాల రోడ్డు	271410
ఈడెన్ గార్డెన్ ఫంక్షన్ హాల్	242211, 98493 50562, 94402 25503
కన్యకాపరమేశ్వరీ టెంపుల్, పూలబజార్ దగ్గర	241906, 241900
లక్ష్మీ ఫంక్షన్ హాల్, అబ్బాస్ నగర్	92478 97317
లక్ష్మీ వెంకటేష్ ఫంక్షన్ హాల్, బి క్యాంప్	229870
లయన్స్ క్లబ్ ఫంక్షన్ హాల్, సుంకేసుల రోడ్	220620
పద్మ శాలి ఫంక్షన్ హాల్, ఇండియన్ బ్యాంక్ ఎదురుగా,	270530, 233814
రత్న కేశవ కల్యాణ మండపం, కంట్రోల్ రూం దగ్గర,	99081 48225
ఎస్ఎల్ఎన్ గార్డెన్స్, మాసా మసీద్ ఎదురుగాసుంకేసుల రోడ్	93978 90472
శకుంతల కళా మందిర్ (ఫంక్షన్ హాల్), నంద్యాల రోడ్డు,	273444
శ్రీ సంతోషి కల్యాణ సదన్, నందికొట్కూరు రోడ్డు,	275450, 99892 40822
టిటిడి కల్యాణ మండపం, సి క్యాంప్	229735
వెంకట చలపతి కల్యాణ మండపం, షరాఫ్ బజార్	246375, 244287
వెంకటేశ్వర స్వామి కల్యాణ మండపం, వెంకట రమణ కాలనీ,	251042.
విక్టోరియా ఫంక్షన్ హాల్, క్రిష్ణా నగర్,	230281
శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణ మండపం, బాలాజీ నగర్	252388
నేషనల్ ఫంక్షన్ హాల్	93940 84259
ఎన్.వీ.ఎస్. కల్యాణమండపం,(రాధాకృష్ణ టాకీస్ పక్కన)	
నెహ్రూ రోడ్డు, కర్నూలు	99663 58566, 94402 32726
రావూరి గార్డెన్ ఫంక్షన్ హాల్, రాఘువేంద్ర నగర్, కర్నూలు :	98666 98559.
సూర్య మిని కళ్యాణ మండపం, అశోక్ నగర్	254232, 98858 13662
హెవెన్ గార్డెన్ ఫంక్షన్ హాల్, ఉల్చాల రోడ్, కర్నూలు	9640157177
వీజేఆర్ కన్వెన్షన్ ఎ/సి హాల్,కట్టమంచి రెసిడెన్షియల్ స్కూల్, కర్నూలు.	7095577773
ఏ టూ జెడ్ ఫంక్షన్హాల్, స్టాంటన్పురం	9177931500
నేహా గార్డెన్ ఫంక్షన్ హాల్, జొహరాపురం రోడ్డు, కర్నూలు	9703366810
వీవీఎస్ ఫంక్షన్హాల్,గుత్తిరోడ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి, కర్నూలు	9866252992
కర్నూలు కన్వెన్షన్ సెంటర్,బాలాజీనగర్,స్టాంటన్పురం	8919708487

పెద్దాసుపత్రిలో నేటి ఓపీ

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఈ రోజు(బుధవారం) ఉదయం 9 నుంచి 12 గంటల వరకు ఓపీ రోగులకు చికిత్స చేస్తారు. ఆయా విభాగాల్లో ప్రొఫెసర్లతో పాటు అసిస్టెంటు ప్రొఫెసర్లు, పీజీ వైద్యులు రోగులకు సేవలందిస్తారు.

ఓపీ నెం.	డిపార్టుమెంటు	డాక్టరు పేరు
09	జనరల్ మెడిసిన్	రంగనాథ్
14	జనరల్ సర్జరీ	శ్రీహరి
34,35	స్త్రీ వ్యాధులు (గైనిక్)	మాణిక్యరావు
17	చిన్నపిల్లల వ్యాధులు (పీడియాట్రిక్)	రామ్ప్రసాద్
27	చెవి, ముక్కు, గొంతు (ఈఎన్టీ)	శేషప్రసాద్
06	ఆర్థోపెడిక్ (ఎముకల వ్యాధులు)	వెంకటేశ్వర్లు
25	చర్మవ్యాధులు, సుఖ వ్యాధులు	ఐ.సి.రెడ్డి
31	దంత చికిత్స	ఉషారాణి
29	అంటువ్యాధులు	శ్రీకాంత్
30	మానసిక వ్యాధులు	రంజిత్ కుమార్
38	క్యాన్సర్	ఉమా మహేశ్వరరెడ్డి
05	న్యూరో సర్జరీ	రామాంజులు
26	నెఫ్రాలజీ	జిక్కి
24	పల్మనాలజీ (ఊపిరి తిత్తులు)	శైలజ

వ్యవసాయ మార్కెట్ కమిటీ ధరలు

కర్నూలు

పంట	తక్కువ ధర	ఎక్కువ ధర
వేరుశనగ	రూ.2,052	రూ.4,100
ఆముదం	రూ.3,700	రూ.3,978
వాము	రూ.6,120	రూ.10,099
ఉల్లి	రూ.1,000	రూ.3,650
వట్టి మిర్చి	రూ.1,950	రూ.8,400
శనగలు	రూ.2,892	రూ.4,182
కందులు	రూ.4,232	రూ.4,392
మొక్కజొన్న	రూ.1,205	రూ.1,235

ఫోన్ నం : 257204, 257661

ఆదోని

పత్తి	రూ.3657	రూ.5367
వేరుశనగ	రూ.2126	రూ.4085
పొద్దుతిరుగుడు	రూ.2811	రూ.2931
ఆముదాలు	రూ.3712	రూ.3958

ఫోన్: 08512-252620

తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్లో 15 కంపార్ట్మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం:

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – 05 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 20 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

బుధవారం ప్రత్యేక సేవ: సహస్రకలశాభిషేకం

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాలు, తమిళనాడు, కేరళల్లోని దక్షిణ తీర ప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయవ్య భారతం, తూర్పు రాష్ట్రాలు, ఢిల్లీలో దట్టమైన నుంచి అతి దట్టమైన పొగ మంచు ఆవరించి ఉంటుంది. వాయవ్య భారతంలో చలిగాలులు వేచే అవకాశం ఉంది.

గరిష్టం కనిష్టం

32.5°/18.7°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	17.7	08.4
కోల్కతా	24.8	15.0
బెంగళూరు	29.0	17.8
ముంబై	28.7	14.1
చెన్నై	30.6	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	33.2/17.3	విజయవాడ	30.2/20.0
గుంటూరు	33.0/15.2	వరంగల్	30.1/16.0
కర్నూలు	32.5/18.7	ఆదిలాబాద్	30.1/07.4
మహబూబ్నగర్	32.3/18.0	ఏలూరు	29.8/20.9
కడప	32.2/18.0	రాజమండ్రి	29.8/20.9
ఒంగోలు	31.6/22.1	తాడేపల్లిగూడెం	29.8/20.9
నెల్లూరు	31.5/22.5	కాకినాడ	29.7/21.5
మెదక్	31.3/12.0	హైదరాబాద్	29.6/15.8
చిత్తూరు	31.2/18.4	రంగారెడ్డి	29.6/15.8
తిరుపతి	31.2/18.4	నల్లగొండ	29.4/15.0
ఖమ్మం	31.0/14.4	విశాఖపట్నం	29.0/21.4
నిజామాబాద్	30.9/14.8	శ్రీకాకుళం	27.0/17.5
కరీంనగర్	30.5/13.3	విజయనగరం	27.0/17.5

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్


ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్

ఉ.07.00 పాండు
ఉ.09.30 కొడుకు
మ.12.00 అన్నయ్య
సా.06.00 నాయకుడు
రా.09.00 శ్రీరామ్



హెచ్బీవో

ఉ.06.00 మునిచ్
ఉ.08.47 ద అకౌంటెంట్
మ.01.47 టవర్ ఆఫ్ డెత్
సా.05.01 ఐరన్ మ్యాన్
రా.09.00 సూసైడ్ స్క్వాడ్




మా మూవీస్

ఉ.07.00 రామదండు
ఉ.09.00 ఎస్.పి.పరశురాం
మ.12.00 మొదటి సినిమా
సా.06.00 నువ్వు లేక నేను లేను
రా.09.00 మన్మథ




మూవీస్ నౌ

ఉ.08.55 థోర్
మ.01.35 ద మాస్క్
మ.03.15 డై అనదర్ డే
సా.05.30 ఫైనల్ డెస్టినేషన్ 3
రా.09.00 రష్ అవర్ 3




స్టార్ మూవీస్

ఉ.08.16 ద వోల్వరిన్
ఉ.10.40 జూటాపియా
మ.12.38 ప్రిడేటర్
సా.04.43 కుంగ్ఫు పాండా 3
రా.09.00 స్పైడర్-మ్యాన్



జీ సినిమా

ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.30 దిల్దార్: ద ఆర్య
ఉ.11.28 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 బిజినెస్మ్యాన్ 2
రా.11.54 త్రిపుర



రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కర్నూలు టౌన్ - 99511 49182, రాజ్‌విహార్ - 97053 46981, అగ్రికల్చర్ -97053 46986, హాస్పిటల్-97053 46983, కొండారెడ్డి ఫోర్టు-9505880148, లీగల్ - 94408 75411, కల్చరల్ - 98493 67922, అర్బన్ - 99667 33904, ఓల్డ్‌సిటీ - 94927 86803, న్యూసిటీ - 94407 10153, సిటీ - 99514 04424, సీ క్యాంప్ - 81214 41029, కర్నూలు - 97053 48056, కర్నూలు(ఆర్‌యూ) - 98855 90542, కర్నూలు(వైఎస్‌ఆర్‌సర్కిల్) - 88011 83099

- నగరపాలికలో నామినేషన్ల దందా
- అత్యవసరం పేరుతో అవసరం లేని పనులు!
- ఇంజినీరింగ్ విభాగంలో గుట్టుగా అవినీతి

3 నెలలు.. 20 లక్షలు!



రూ. లక్షలోపు నామినేషన్ పనులు చేసిన నగరపాలక బండిమెట్ట స్కూలు ఇదే

కర్నూలు (టౌన్): కర్నూలు నగరపాలక సంస్థలో మున్సిపల్ కాంట్రాక్టర్ల హవా నడుస్తోంది. అంతా తామే అన్నట్టు పనులు చేసుకుంటున్నారు. పనులను గుర్తించి వాటికి అంచనా విలువ తయారు చేయడం, ఇంజినీరింగ్ అధికారులకు చూపించి ఆ పనులు చేస్తున్నారు.తర్వాత రూ. లక్ష దాటకుండా బిల్లులు పెట్టుకుంటున్నారు. ఇటీవల నగరపాలక పరిధిలో నామినేషన్ పేరుతో జరుగుతున్న పనులు కాదు కాదు దందా. అత్యవసరం పేరుతో చేపడుతున్న ఈ అనవసర పనులతో నిధుల దుర్వినియోగం తప్పా.. ఏమాత్రం ఉపయోగం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఇటువంటి పనులు కేవలం పర్సంటేజీల కోసమే చేపడుతున్నారన్న విమర్శల నేపథ్యంలో కొంత కాలం నామినేషన్ పనులను పక్కన పెట్టారు. వాటర్ వర్క్స్ వరకే అత్యవసరం పనులు చేసేవారు. అయితే ఇటీవల మూడు నెలలుగా ఈ పనుల చకా చకా జరిగిపోతున్నాయి.

పనులు ఎక్కడెక్కడంటే..

నగరపాలక పరిధిలోని బండిమెట్ట పాఠశాలకు అవసరం లేకున్నా... సున్నం కొట్టారు. రూ. లక్ష లోపు బిల్లు పెట్టారు. ఇక్కడే బండ పరుపు, ప్లంబింగ్ తదితర మొత్తం నాలుగు పనులు చేశారు. అలాగే స్థానిక ఎ. క్యాంపు ఇందిరాగాంధీ ఉన్నత పాఠశాలలో బండలు వేయడం, సున్నం కొట్టడం తదితర పనులకు రూ.1లక్ష లోపు పనులు చేపట్టారు. పేరుకు చిన్న చిన్న పనులని చెబుతున్నా... వీటి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. దీంతో నగరపాలకకు సంబంధించి రూ. లక్షలాది రూపాయలు నామినేషన్ రూపంలో అవసరం లేని చోట ఖర్చుచేస్తున్నారు. ప్రస్తుతం మొత్తం 20లక్షలకు సంబంధించిన పనుల్లో 10 పనులు కొనసాగుతున్నాయి. మరో నాలుగు పనులు మంజూరయ్యాయి. రెండు పనులకు సాంకేతిక పరమైన అనుమతులు ఇచ్చారు. మరో నాలుగు పనులు అత్యవసరం పేరుతో గుర్తించారు. ఇలా ... అడ్డగోలుగా నామినేషన్ల పనులకు అనుమతులు ఇవ్వడంతో నిధులు దుర్వినియోగమవుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అయినా, మునిసిపల్ ఉన్నతాధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం గమనార్హం.

నేటి నుంచి శివదీక్షలు

కర్నూలు(న్యూసిటీ): శివ మండల దీక్షలను ఈనెల 3వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని నగరేశ్వరస్వామి దేవాలయం ప్రధాన పురోహితులు టి. రఘురామశర్మ తెలిపారు. శివ దీక్షల స్వీకరణతో గ్రహ బాధ దోషాలు తొలగిపోతాయని మంగళవారం ప్రకటనలో సూచించారు. ఈనెల 23వ తేదీ నుంచి అర్థ మండల శివ దీక్షలు ప్రారంభమవుతాయని ఫిబ్రవరి 13వ తేదీన శ్రీశైలంలోని మల్లికార్జునస్వామి సన్నిధిలో ఇరుముడులను సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. ఆసక్తి ఉన్న భక్తులు శివ దీక్షల కోసం సంప్రదించాలని కోరారు.

అగ్ని ప్రమాదాల నివారణపై డెమో



అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక శాఖ అధికారులు

కర్నూలు: అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై భాస్కర్ నగర్‌లోని క్రాంతి బ్రదర్స్ ఆయిల్ ఫ్యాక్టరీలో అగ్ని మాపక సిబ్బంది మంగళవారం డెమో నిర్వహించి పరిశ్రమ నిర్వాహకులు, కార్మికులకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుకోకుండా ప్రమాదం జరిగితే ఎలా స్పందించాలనే దానిపై ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి కిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

నల్లమలలో విదేశీయుల సందడి



ఆత్మకూరు రూరల్: ఆత్మకూరు అటవీ డివిజన్‌లోని బైర్లూటి వద్ద అటవీ శాఖ ఏర్పాటు చేసిన నల్లమలై జంగిల్ క్యాంప్‌లో మంగళవారం ఫ్రాన్స్‌కు చెందిన పర్యాటక బృందం సందడి చేసింది. ఇంటర్నెట్‌లో నల్లమలై జంగిల్ క్యాంప్, సఫారీల గురించి తెలుసుకున్న వీరు నల్లమల అందాలను ప్రత్యక్షంగా చూడాలని వచ్చినట్లు తెలిపారు. వారి గురించి వివరాలను సేకరిస్తున్న విలేకరులను వారు ఫొటోలు తీసుకున్నారు.

గడియారం ఆసుపత్రికి వైద్యులను నియమించాలి

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు): నగరంలోని గడియారం ఆసుపత్రిలో పనిచేసేందకు వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బందిని తక్షణమే నియమించాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.నిర్మలమ్మ డిమాండ్ చేశారు. సుఖమైన ప్రసవాలకు ఎంతో పేరుగాంచిన ఆసుపత్రిలో గైనిక్ వైద్యులతో సహా సిబ్బంది లేకపోవడంతో పేద ప్రజలు ప్రైవేట్‌ను ఆశ్రయించాల్సి వస్తోందన్నారు. ఈ మేరకు ఐదో విడత జన్మభూమిలో పాల్గొన్న కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీమోహన్‌రెడ్డి, నగర మునిసిపల్ కమిషనర్ హరినాథరెడ్డికి సీపీఎం నాయకులు వినతిపత్రం అందించారు. అలాగే బండిమెట్ట ప్రాంతంలోని నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మూడో వార్డు సీపీఎం నాయకులు ఎం.రాజశేఖర్, రాజగోపాల్, సుభాన్, షరీఫ్, పార్వతయ్య జన్మభూమి నోడల్ ఆఫీసర్‌కు విన్నవించారు. కార్యక్రమంలో నాయకులు షరీఫ్, రషీద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కర్నూలు (టౌన్): అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి కోరారు. మంగళవారం కర్నూలు నగరపాలక సంస్థపరిధిలోని ఖండేరి, పూలబజారు, బండిమెట్ట ప్రాంతాల్లో 5 వ విడత జన్మభూమి– మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏవైనా సమస్యలుంటే ప్రజలు వినతులు ఇవ్వాలని చెప్పారు. రాయలసీమ ఐజీ ఇక్బాల్, నగరపాలక కమిషనర్ డాక్టర్ సి.బి. హరినాథరెడ్డి, మున్సిపల్ ఇంజినీర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సెక్యూరిటీ గార్డుల ఆందోళన



దీక్షలకు మద్దతు తెలుపుతున్న సీఐటీయూ నాయకులు షడ్రక్

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పనిచేసే సెక్యూరిటీ గార్డులకు వెంటనే వేతనాలు ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. మనోహర్ మాణిక్యం, సీఐటీయూ రాష్ట్ర నాయకులు షడ్రక్ డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాల కోసం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రిలే దీక్షలు చేస్తున్న సెక్యూరిటీ గార్డులకు మంగళవారం వారు సంఘీభావం తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించకపోతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని వారు ప్రశ్నించారు. అధికారులకు ఇలాగే జీతాలు ఇవ్వకుంటే వారు ఊరుకుంటారా అని మండిపడ్డారు. జై బాలాజీ సెక్యూరిటీ సంస్థకు కాంట్రాక్టు ఇచ్చిన ప్రభుత్వమే బాధ్యత వహించి సెక్యూరిటీ గార్డులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప, జిల్లా కార్యదర్శి పి. ప్రభాకర్, విజయపాలడైరీ కార్మికుల సంఘం నాయకులు, సెక్యూరిటీ గార్డుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

కర్నూలు | బుధవారం | జనవరి | 3 | 2018 సాక్షి

నిరసనలు..నిలదీతలు!

- ఐదో విడత జన్మభూమి కార్యక్రమం మొదటి రోజు పరిస్థితి ఇదీ
- ఆదోనిలోని 22 వార్డు, తుగ్గలి మండలం పెండేకల్లు గ్రామంలో కార్యక్రమం బహిష్కరణ
- పలుచోట్ల జనాలు లేక వెలవెలబోయిన సభలు
- హత్తిబెళగల్‌లో ఘర్షణ వాతావరణం
- మరికొన్ని చోట్ల తెలుగుదేశం కార్యక్రమంలా జన్మభూమి

'ఇది వరకు నాలుగు సార్లు జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఆ సమయంలో అది చేస్తాం.. ఇది చేస్తామని హామీలు గుప్పించారు. నమ్మి వివిధ సమస్యలపై వినతులు ఇచ్చాం. ఇప్పటి వరకు ఏ ఒక్కటీ పరిష్కరించ లేదు. మాకు ఉపకరించని జన్మభూమి ఎందుకు' అంటూ ప్రజలు నిలదీశారు. కొన్ని చోట్ల గతంలో ఇచ్చిన వినతులకే మోక్షం లేదని బహిష్కరించి నిరసన తెలిపారు. జిల్లాలో ఐదో విడత జన్మ భూమి- మా ఊరు కార్యక్రమం ప్రారంభ మైన మొదటి రోజు మంగళవారం అధికా రులకు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లకు ఎదురైన పరిస్థితి ఇదీ.


ఆలూరు మండలం హత్తి బెళగల్‌లో ఉపాధిహామీ కింద తీసిన ఫాంపాండ్‌కు బిల్లు మంజూరు చేయలేదని అధికారులతో వాగ్వాదానికి దిగిన రైతు అక్బర్ బాషా

కర్నూలు(అగ్రికల్చర్):

మొదటి రోజు 91 గ్రామ పంచాయతీలు, 31 వార్డుల్లో మొత్తంగా 122 జన్మభూమి సభలు జరిగాయి. వివిధ మండలాలు, మున్సిపాలిటీల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో జనాలు లేక గ్రామ సభలు వెలవెలబోయాయి. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జీలు అంత తామే అన్నట్లు వ్యవహరించారు. రేషన్ కార్డులు, పింఛన్లు తీసుకోవడానికి వచ్చిన వారు తప్ప ఇతరులెవరూ కనిపించలేదు. కొన్ని గ్రామాల్లో అవి కూడా పంపిణీ చేయకపోవడంతో నిరుత్సాహంతో వెనుతిరిగారు. జన్మభూమి పూర్తిగా అధికారిక కార్యక్రమమైనప్పటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలా నిర్వహించారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నియోజక వర్గ ఇన్‌చార్జీలు, జన్మభూమి కమిటీ సభ్యులు, ఇతర తెలుగుదేశం నాయకులు జన్మభూమి కార్యక్రమంలో హల్‌చల్ చేశారు. ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి పత్తికొండ మండలంలోని పందికోన, పులికొండ గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో పాల్గొన్నారు.


బనగానపల్లి మండలం పలుకూరులో వేలిముద్రలు పడకపోవడంతో బియ్యం ఇవ్వడం లేదని రెవెన్యూ అధికారులను నిలదీస్తున్న కార్డుదారులు


పగిడ్యాల మండలం ఎం.ఘణపురంలో శ్రీశైలం ముంపు బాధితులకు ఉద్యోగాలు రాలేదని టీడీపీ నేతలను నిలదీస్తున్న చాకలి వెంకటస్వామి

ఆదోని మున్సిపాలిటీలోని 22వ వార్డులో జరిగిన జన్మభూమి కార్యక్రమాన్ని వార్డు ప్రజలు బహిష్కరించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు లేబర్ కాలనీలోని ఆర్‌టీసీ వంకకు ర క్షణ గోడ, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మహిళలకు సామూహిక మరుగుదొడ్లు నిర్మించకపోవడాన్ని నిరసిస్తూ వారు ఈ కార్యక్రమాన్ని బహిష్కరించారు. ప్రజలకు నచ్చ చెప్పి ఏదో విధంగా మమ అనిపించేందకు అధికారులు ప్రయత్నించినా ప్రజలు శాంతించలేదు.

- ఆదోని మండలంలోని బసరకోడు గ్రామంలో నీటి సమస్య పరిష్కరించకపోవడంపై, పక్కా గృహాలు, రేషన్‌కార్డు, పింఛన్ల మంజూరులో తెలుగుదేశం కార్యకర్తలకే ప్రాధాన్యమివ్వడాన్ని ఆ ఊరి ప్రజలు గట్టిగా నిలదీశారు.
- ఆదోని మండలం దిబ్బనకల్లు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ ఇన్‌చార్జ్‌పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఆయన ఉక్కిరిబిక్కిరయ్యారు. ఇది వరకు జరిగిన నాలుగు విడతల

గత హామీలు ఏమయ్యాయి?

జన్మభూమిలో ఇచ్చిన హామీలు ఏవీ నెరవేరలేదని జన్మభూమి గ్రామసభ జరగకుండ అడ్డుకున్నారు. అతికష్టం మీద అధికారులు ప్రజలను ఒప్పించి మమ అనిపించారు.

- తుగ్గలి మండలం పెండకల్లులో జన్మభూమి కార్యక్రమం జరగనివ్వలేదు. పెండేకల్ నుంచి ఆర్ఎస్ పెండేకల్‌కు, తుగ్గలికి వెళ్లడానికి రోడ్డు లేకపోవడాన్ని గత జన్మభూమిలో అడిగామని, తారు రోడ్డు వేస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు నెరవేర్చలేదంటూ గ్రామస్తులు అడ్డుకున్నారు.
- ఆలూరు మండలం హత్తిబెళగల్‌లో జరిగిన గ్రామసభలో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఫాంపాండ్ తవ్వుకున్న బిల్లులు ఇవ్వలేదని, గత ఏడాది ఉపాధి పనులు చేసిన కూలీలకు మజ్జిగ సరఫరా చేసినా ఇంతవరకు బిల్లులు ఇవ్వలేదని నిలదీశారు. వాదోపవాదాలతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.
- కల్లూరు మండలం తడకనపల్లి చెరువును హంద్రీనీవ కాలువ నీటితో నింపుతామని హామీ ఇచ్చి పట్టించుకోలేదని జన్మభూమి కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. అధికారుల దృష్టికి తీసుకుపోతామని తహసీల్దారు సర్ది చెప్పడంతో ఆలస్యంగా గ్రామసభ మొదలైంది. బనగానపల్లి మండలం పలుకూరు, బీరవోలు గ్రామాల్లో జరిగిన సభల్లో గత జన్మభూమిలో ఇచ్చిన హామీలకు దిక్కులేదని నిలదీశారు. కర్నూలు మండలం గొందిపర్ల గ్రామంలో సామూహిక మరుగుదొడ్లు కూల్చివేశారని, వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్నా బిల్లులు చెల్లించలేదని ఎంపీపీని నిలదీశారు. ఆత్మకూరు, కోవెలకుంట్ల, ఓర్వకల్, నందికొట్కూరు, డోన్ తదితర మండలాల్లో జన్మభూమి గ్రామసభలు తూతూ మంత్రంగా జరిగాయి. సీఎం చంద్రబాబు సాయంత్రం చేసిన ప్రసంగం లైవ్ టెలీకాస్ట్‌లో వినడానికి ప్రజలు ఆసక్తి కనబరచకపోవడం గమనార్హం.

ప్రతి ఇంటికి నెట్

– కలెక్టర్ సత్యనారాయణ


జన్మభూమి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న జిల్లా కలెక్టర్ సత్యనారాయణ

ఆత్మకూరు: ప్రభుత్వం త్వరలో ప్రతి ఇంటికి ఇంటర్ నెట్ సదుపాయం కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ సత్యనారాయణ అన్నారు.ఆత్మకూరు మండలం అమలాపురంలో మంగళవారం నిర్వహించిన ఐదవ విడత జన్మభూమి – మాఊరు ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కుటుంబ వికాసం – సమాజాభివృద్ధి పునాదిగా ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు జిల్లాలో రూ. 7.10కోట్ల స్త్రీ నిధిని ఏర్పాటు చేసిందన్నారు. జిల్లాకు 46 వేల పెన్షన్లు మంజూరు చేసిందన్నారు. ప్రతి వ్యక్తికి ఆహార భద్రత కల్పించడంతో పాటు గృహ వసతికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

మంత్రులు, అధికారులను నిలదీయండి

- సీఎం చంద్రబాబు మొదటి ఐదు సంతకాలేమయ్యాయని ప్రశ్నించండి
- సమస్యలు పరిష్కారం కాని జన్మభూమి ఎందుకు?
- ఎస్సీ, ఎస్టీలకు రెండెకరాల భూమి ఇస్తామన్న హామీ ఏమైంది?
- విలేకరుల సమావేశంలో బీవై రామయ్య


సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్‌ఆర్‌సీపీ కర్నూలు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు బీవైరామయ్య

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు) : సమస్యలను పరిష్కరిస్తామంటూ జన్మభూమి పేరుతో గ్రామాలకు వచ్చే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులను నిలదీయాలని వైఎస్‌ఆర్‌సీపీ కర్నూలు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు బీవై రామయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బాబు వస్తే జాబు వస్తుందని గత ఎన్నికల్లో టీడీపీ నేతలు చెప్పిన నేపథ్యంలో గ్రామాల్లో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో చూపించమని నిలదీయాలన్నారు. ఎంతమంది రైతులు, డ్వాక్రా మహిళలకు రుణాలు మాఫీ చేశారో అడగాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన రుణ ఉపశమన పథకం నిధులు వడ్డీలకే సరిపోని విషయాన్ని అధికారపార్టీ నాయకులకు గుర్తు చేయాలని సూచించారు. ఏ గ్రామంలో చూసినా మద్యం ఏరులై పారుతున్న విషయాన్ని జన్మభూమిలో వచ్చిన వారికి ప్రత్యక్షంగా చూపించాలన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, రూ.2కే 20 లీటర్ల మంచినీరు పథకాలు ఎక్కడ అమలవుతున్నాయో చెప్పాలని వచ్చిన వారిని నిలదీయాలని కోరారు. సీఎం చంద్రబాబునాయుడు ఆరో సంతకంగా నూతన సంవత్సరం రోజున గృహనిర్మాణ పథకాన్ని చేపడతాననడం బూటకమన్నారు. నాలుగేళ్లలో ఒక్క ఇల్లు కట్టని ప్రభుత్వం ఏడాదిలో ఏమి చేస్తుందని ప్రశ్నించారు. మరోసారి ప్రజలను మోసం చేసేందుకు సీఎం ప్రయత్నిస్తున్నారని చెప్పారు. నోరు తెరిస్తే ఆయన అబద్ధాలు చెబుతారని ప్రజలకు తెలిసిపోయిందన్నారు.

పది శాతం కూడా పరిష్కారం కాలేదు...

ఇప్పటికే జిల్లాలో నాలుగేళ్ల కాలంలో నాలుగు జన్మభూమి కార్యక్రమాలు జరగగా మొత్తం 6,18,839 అర్జీలను పరిష్కారం కోసం ప్రజలు ఇవ్వగా ఇప్పటి వరకు 1, 90, 953 సమస్యలను మాత్రమే పరిష్కరించారని బీవై రామయ్య అన్నారు. ప్రజలకు ప్రయోజనం జరగని జన్మభూమి కార్యక్రమాన్ని మరోసారి జరపడం ఎందుకని ప్రశ్నించారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్రకు ప్రజల నుంచి వస్తున్న స్పందనకు భయపడి అధికారులు విముఖతను వ్యక్తం చేసినా బలవంతంగా ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని మండిపడ్డారు.

ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకోవాలి

డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి

పత్తికొండ రూరల్ : ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల గురించి ప్రజలు తెలుసుకోవాలని డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి సూచించారు. మంగళవారం మండల పరిధి లోని పులికొండ, పందికోన గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది. పులికొండలో జేసీ ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామంలో చుక్కల భూములు 150ఎకరాలు ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. సంబంధిత యజమానులు అధికారులను కలిసి సమస్య పరిష్కరించుకోవాలన్నారు. వారు మాట వినకపోతే తనను సంప్రదించాలన్నారు. గ్రామస్తులు 30 పక్కాగృహాలు మాత్రమే అడుగుతున్నారని సీఎం చంద్రబాబుతో మాట్లాడి రెట్టింపు మంజూరు చేయిస్తానని హామీచ్చారు. మహిళల భద్రత కోసం ప్రతి కుటుంబానికి రూ.10వేలు ఇప్పిస్తామన్నారు. రంగనాథ స్వామి ఆలయంలో దీపారాధనకు రూ.5వేలు ప్రతినెలా వచ్చేలా చూస్తామన్నారు. ఏప్రభుత్వ కార్యాలయంలోనైనా లంచం అడిగితే 1100కి నేరుగా ఫోను చేస్తే చాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ ఇన్‌చార్జ్ కేఈ శ్యాంబాబు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, స్పెషల్ కలెక్టర్ సుబ్బారెడ్డి, ఆర్డీఓ ఓబులేసు, సర్పంచు రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి

అన్నమో.. మహానందీశా!

- దివ్యదర్శనం భక్తులకు అన్నప్రసాదాలు కరువు
- మెప్పు కోసం ప్రైవేటు సత్రాలకు ప్రసాదం పంపిణీ!
- ఆకలితో అలమటించిన భక్తజనం





అన్నం కోసం ప్లేట్లు పట్టుకుని తోసుకుంటున్న దృశ్యం (ఇన్‌సెట్లో) అన్నం అందని భక్తులు

మహానంది:

మహానందీశ్వరుడి దర్శనార్థం వచ్చిన దివ్య దర్శనం భక్తులు అన్నమో మహానందీశా.. అంటూ ఆకలితో అలమటించారు. దేవస్థానంలో పనిచేసే కొందరు సిబ్బంది అనాలోచిత నిర్ణయంతో ఈ పరిస్థితి ఉత్పన్నమైంది. వివరాల్లో కెళితే.. స్వామి వారికి మంగళవారం ఆరుద్రోత్సవ పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి దద్ధోజనం, సాంబారు అన్నం, చక్కెర పొంగళి, పులిహోరతో అభిషేకం నిర్వహించారు. వాటిని భక్తులకు అందజేయాలనే ఉద్దేశంతో ఆలయ వేద పండితులు, అధికారులు స్థానిక వినాయకనంది ఆలయం ఎదుట ఉన్న మండపాల వద్ద ఏర్పాట్లు చేశారు.

దివ్యదర్శనం భక్తులకు ఆకలికేకలు..

క్షేత్రానికి దివ్యదర్శనం భక్తులు వస్తున్నారని ముందే సమాచారం అందుతుంది. వారికి సాధారణంగా అన్నదాన మండపంలో ప్రత్యేక భోజనం తయారు చేసి వడ్డిస్తారు. ఈ సారి అన్నాభిషేకం కోసం చేసిన పదార్థాలనే వారికి వడ్డించాలని నిర్ణయించారు. అయితే అందుకు తగ్గ ఏర్పాటు చేయలేదు. దీనికి తోడు దివ్యదర్శనం భక్తులు రాకముందే స్థానిక సిబ్బంది కొందరు అన్నాభిషేకానికి ఉపయోగించిన పదార్థాలను ప్రైవేటు అన్న సత్రాల వారికి పంపించారు. ఈక్రమంలో పదార్థాలు తక్కువ రావడంతో భక్తులు మధ్య తోపులాట జరిగింది. దాదాపు 80 మంది దివ్యదర్శనం భక్తులు ఆకలితో అలమటించాల్సి వచ్చింది. చివరకు ఆలయ అధికారులు అన్నదాన మండపంలో వారికి ప్రత్యేకంగా వండి వడ్డించారు. ఇదిలా ఉండగా ప్రైవేటు సత్రాల వారి మెప్పు కోసమే కొంత మంది సిబ్బంది పదార్థాలను వారికి అందజేసినట్లు తెలుస్తోంది. సిబ్బంది అడిగనప్పుడల్లా సత్రాల్లో గదులను ఉచితంగా ఇవ్వడమే ఇందుకు కారణమని సమాచారం.

యువకుడి ఆత్మహత్య

ఉయ్యాలవాడ : మాయలూరులో మంగళవారం ఓ యువకుడు కడుపునొప్పి తాళలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్‌ఐ నిరంజన్ రెడ్డి వివరాల మేరకు.. గ్రామానికి చెందిన నల్లమూని వెంకటప్రసాద్(26) వారం రోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. పలు ఆస్పత్రుల్లో చికిత్స చేయించినా ఫలితం లేకపోయింది. ఈక్రమంలో బాధను భరించలేక సోమవారం అర్ధరాత్రి విషగుళికలు మింగి అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడి తల్లి సుబ్బమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

ట్రయల్ రన్‌లో బయటపడిన లోపం?

– స్టేజ్ –2 పంప్‌హౌస్ నుంచి అడవిలోకి పారుతున్న నీరు



స్టేజ్ -2 నుంచి లీకవుతున్న నీరు

ఆత్మకూరు రూరల్: త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించనున్న సిద్దాపురం ఎత్తిపోతల పథకంలో లోపం బయటపడింది. మూడు రోజులుగా ఈ పథకం ట్రయల్ రన్ జరుగుతోంది. స్టేజ్ –2కు వస్తున్న వీబీఆర్ నీరు పంపింగ్ ద్వారా సిద్దాపురం చెరువులోకి విడుదలకావాల్సి ఉంది. అయితే ట్రయల్ రన్ సందర్భంగా స్టేజ్ –2 పంప్ హౌస్ నుంచి పెద్ద ఎత్తున నీరు అడవిలోకి ప్రవహిస్తోంది. మంగళవారం ప్రారంభోత్సవ పనులు సమీక్షించేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ సత్యనారాయణ, జిల్లా ఎస్పీ గోపీనాథ్‌జట్టి, ఎమ్మెల్యే రాజశేఖరరెడ్డి స్టేజ్ –2 పంప్ హౌస్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు నీరు అడవిలోకి ప్రవహించడాన్ని గమనించి అధికారులను ప్రశ్నించారు. అయితే వారి నుంచి సరైన సమాధానం రాలేదు. అదొక సాంకేతిక లోపమని, అంతా సర్దుకుంటుందని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉండగా సీఎం కార్యక్రమం కోసం హడావుడిగా ట్రయల్ రన్ నిర్వహించి ఆ తర్వాత పట్టించుకోకపోతే తమకు ఇబ్బందులు తప్పవని రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా లోపాలు సరి చేయాలని వారు కోరుతున్నారు.

చిట్టీల నిర్వాహకుడిపై కేసు నమోదు

బేతంచెర్ల: చిట్టీల పేరుతో మోసం చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ తిరుపాలు వివరాల మేరకు.. పట్టణంలోని బైటిపేట కాలనీకి చెందిన మిట్టమీది శ్రీనివాసులు ప్రైవేటు చీట్టీలతోపాటు ఫ్యాన్సీ స్టోర్ నిర్వహించేవాడు. ఈక్రమంలో దాదాపు రూ.60 లక్షల దాకా చిట్టీల పేరుతో డబ్బు వసూలు చేసుకుని ఉడాయించాడు. కొన్ని రోజులుగా అతడు కనిపించడకపోవడంతో శేఖర్ అనే వ్యక్తితో పాటు మరో 60 మంది పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ప్రాంసరీ నోటు రాయించుకున్న వ్యక్తులకు శ్రీనివాసులు ఐపీ నోటీసులు పంపినట్లు సమాచారం.

బైక్ బోల్తా.. ఇద్దరికి గాయాలు

బేతంచెర్ల: పట్టణంలోని ప్రధాన రహదారిపై స్టేట్ బ్యాంక్ వద్ద బైక్ బోల్తాపడి ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి.. బైటిపేట కాలనీకి చెందిన రవి, పఠాన్ వీధికి చెందిన షేక్ అబ్దుల్లా మంగళవారం బైక్‌పై పాతబస్టాండుకు బయలుదేరారు. స్టేట్ బ్యాంక్ వద్దకు రాగానే బైక్‌ను ఓ వరాహం ఢీకొంది. దీంతో బైక్ బోల్తాపడి షేక్ అబ్దుల్లాకు ముఖానికి తీవ్రగాయాలయ్యాయి. రవి స్వల్పగాయాలతో బయటపడ్డాడు. స్థానికులు 108 వాహనంలో షేక్ అబ్దుల్లాను కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎస్‌ఐ తిరుపాల్ ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

వైభవంగా ఆరుద్రోత్సవం



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పండితులు, పాల్గొన్న దాతలు

మహానంది: మహానంది క్షేత్రంలో మంగళవారం ఆరుద్రోత్సవ పూజలు వైభవంగా జరిగాయి. వేద పండితులు రవిశంకర అవధాని ఆధ్వర్యంలో గణపతిపూజ, పుణ్యాహవాచనము, అంగన్యాస, కరన్యాస పూర్వక మహన్యాసము ఏకాదశ ద్రవ్యపూర్వక రుద్రాభిషేకము పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ప్రోక్షణ అనంతరం ఏకాదశ పూర్వక అన్నాభిషేకం, శాఖాలంకారము, నీరాదన మంత్ర పుష్పం, ప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమాలకు హైదరాబాద్‌కు చెందిన వారణాశి రామ్మోహన్‌రావు దంపతులు ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా స్వామివారికి పులిహోర, సాంబారు అన్నం, దద్దోజనం, చక్కెర పొంగళితో అభిషేకం నిర్వహించి భక్తులకు పంపిణీ చేయించారు. దాతలకు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. వేదపండితులు నాగేశ్వరశర్మ, శాంతారాంభట్, అర్చకులు జనార్దనశర్మ, ఆలయ సూపరింటెండెంట్లు వెంకటేశ్వరుడు, ఈశ్వర్‌రెడ్డి, ఆలయ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య, అన్నదానం పథకం ఇన్‌చార్జ్ సురేంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

8 మంది ఉపాధ్యాయినులకు సావిత్రిబాయి పూలే అవార్డులు

కర్నూలు(సిటీ): సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో 8 మంది ఉపాధ్యాయినులకు సావిత్రిబాయి పూలే అవార్డులు ప్రకటించింది. అవార్డు వచ్చిన వారిలో కె.జ్ఞానప్రసునాంబ(డోన్ కస్తూర్బా స్కూల్, సీఆర్‌టీ), జి.లక్ష్మి(డోన్ కస్తూర్బా స్కూల్, సీఆర్‌టీ), జి.జయలక్ష్మి(కల్లూరు–సీఆర్‌టీ), జె.రమాదేవి(నంద్యాల కస్తూర్బ స్కూలు ప్రత్యేక అధికారిణి), సజిదాబేగం(బనవాసి రెసిడెన్షియల్ స్కూలు ప్రిన్సిపాల్), ఎస్.రాజేశ్వరి(వేములపాడు ఎంపీయూపీ స్కూల్, స్కూల్ అసిస్టెంట్) వి.రుక్మిణమ్మ(హనుమాన్‌నగర్ ప్రాథమిక పాఠశాల), ఎన్.ఎస్తేరురాణి(ఐఈ కోఆర్డినేటర్, గూడురు) ఉన్నారు. విజయవాడలో బుధవారం జరిగే సావిత్రిబాయి పూలే జయంతి సభలో వీరికి అవార్డులు అందజేయనున్నారు.

పింఛన్ కోసం వెళ్లి వృద్ధుడి మృత్యువాత



మృతి చెందిన యూకోబు

గూడూరు రూరల్: పింఛన్ కోసం వెళ్లిన ఓ వృద్ధుడు కిందపడి మృతి చెందిన ఘటన మంగళవారం బూడిదపాడులో జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. గ్రామపంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న జన్మభూమి – మా ఊరు గ్రామసభలో పింఛన్ ఇస్తున్నారని తెలియడంతో గ్రామానికి చెందిన యూకోబు(70) ఇంటి నుంచి బయలుదేరాడు. గ్రామంలోని బట్టల ఉసేన్ ఇంటి వద్ద ప్రమాదవశాత్తు కిందపడిపోయాడు. గమనించిన స్థానికులు అతడిని పైకి లేపగా అప్పటికే మృతి చెందాడు.

వ్యక్తి బలవన్మరణం



మల్లేష్ (ఫైల్)

సి.బెళగల్: మండల కేంద్రంలోని చెరువులో ఓ వ్యక్తి పురుగుల మందుతాగి వ్యక్తి బలవన్మరణం పొందాడు. మృతుడి బంధువుల వివరాల మేరకు.. గోనెగండ్ల మండలం అలువాల గ్రామానికి చెందిన కురువ నరసింహులు, రంగమ్మ దంపతులకు కురువ మల్లేష్ (26) ఒకే ఒక్క కుమారుడు. గతంలో ఇంటిపై నుంచి ప్రమాదశాత్తు కిందపడి తలకు తీవ్రగాయం కావడంతో మతిస్థిమితం కోల్పోయాడు. అప్పటి నుంచి విచిత్రంగా ప్రవర్తించేవాడు. ఈక్రమంలో సోమవారం సాయంత్రం ఇంటి నుంచి వచ్చి మండల కేంద్రంలోని చెరువులో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడికి భార్య సువర్ణ, ఒక కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు.

విధుల నుంచి తప్పించడంపై నిరసన



దేవాలయం ముందు నిరసన తెలుపుతున్న స్వీపర్లు

అహోబిలం(ఆళ్లగడ్డ): విధులకు ఆలస్యంగా హాజరయ్యారనే సాకుతో విధుల నుంచి తొలగించడంపై అహోబిల దేవస్థానంలో పనిచేసేస్వీపర్లు విధులకు హాజరుకాకుండా మంగళవారం నిరసనకు దిగారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజుల క్రితం ఎగువ అహోబిలంలో ముగ్గురు స్వీపర్లకు ఆలయాధికారులు డ్యూటీ వేశారని, తెల్లవారుజామున ఎగువకు వెళ్లేందుకు ఆటోలు, బస్సులు దొరక్కపోవడంతో గంట ఆలస్యంగా విధులకు హాజరయ్యారన్నారు. దీంతో విధుల నుంచి తొలగిస్తున్నట్లు అధికారి ఆదేశాలు జారీ చేశారన్నారు. కనీసం ఉద్యోగుల వివరణ తీసుకోకుండా, నోటీసు ఇవ్వకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్వీపర్ల ఆందోళనతో ఎగువ, దిగువ దేవవాలయాల పరిధిలో భారీగా చెత్త పేరుకుపోయింది. దీంతో భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇదిలా ఉండగా స్వీపర్ల తోపాటు మరో ముగ్గురు ఉద్యోగులను కూడా విధుల నుంచి తప్పించారు. దేవస్థానంలో పని చేసే ఓ అటెండరే ఇందుకు కారణమని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



మృతి చెందిన సిద్దయ్య

బండిఆత్మకూరు: పార్నపల్లె సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి.. బి.కోడూరు గ్రామానికి చెందిన దూదేకుల చిన్న సిద్దయ్య(40)కు పెద్దవేళాపురంలో పొలం ఉంది. ఈ క్రమంలో అతడు అదే గ్రామానికి చెందిన హుసేనితో కలిసి ఉదయం పొలానికి వెళ్లాడు. పనులు ముగించుకొని రాత్రి ఇద్దరు బైక్‌పై స్వగ్రామానికి బయలుదేరారు. పార్నపల్లె దాటిన తర్వాత రోడ్డుపై నిలిపి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొట్టారు. ఘటనలో చిన్న సిద్దయ్య తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. హుసేనీకి తీవ్రగాయాలయ్యాయి. ఈ సమయంలో విధులు ముగించుకొని బైక్‌పై వెళ్తున్న తహసీల్దార్ సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ యుగంధర్‌రెడ్డి, వీఆర్‌ఓ ఏసుపాదం ప్రమాదాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందజేశారు. ఎస్‌ఐ విష్ణునారాయణ ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. హుసేనీని నంద్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

Praja Sankalpa Yaatra

అన్నను చూడాలని..



ఆయిల్ ట్యాంకర్‌పైకి ఎక్కిన అభిమానులు

అభిమాన రథం



బస్సుపై నుంచి అభివాదం చేస్తూ..

కొండంత సంతోషం



వాల్మీకిపురం సమీపంలో...

గూడు కట్టిన ఆప్యాయత



జననేతను చూసేందుకు భవనంపైకి చేరుకున్న ప్రజలు



వెల్లివిరిసిన ఆనందం..






అవ్వకు ఓదార్పు..



భరోసానిస్తూ..



బ

బ్రహ్మరథం.. వాల్మీకిపురంలో రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు, అభిమానులు





పూలవాండ్లపల్లె శివారులో
వినతులు అందుకుంటూ..

ఉద్యోగ భద్రత లేని ఉపాధ్యాయులు
వేతన అగచాట్లతో సంఘమిత్రలు
గిట్టుబాటు ధరలేని రైతులు
హంద్రీ–నీవా కోసం ఎదురు చూస్తున్న జనాలు
జననేతను కదిలించిన పడమట అంశాలు

అలుపెరుగని యాత్రలో..
50 రోజుల ప్రయాణంలో..
700 కిలోమీటర్లు దాటిన తరుణంలో..
జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు.
ప్రజాసంకల్ప యాత్రికుడు జగన్‌మోహన్‌రెడ్డికి
మంగళవారం బ్రహ్మరథం పట్టారు.



అన్నయ్యతో ఆత్మీయ సెల్ఫీ



సమస్య

ఉద్యోగ భద్రత కల్పించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో (ఏపీఆర్ఎస్) కాంట్రాక్టు రిసోర్స్ టీచర్స్ (సీఆర్‌టీ)గా పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వాల్మీకిపురానికి చెందిన అరుణకుమారి, సోఫియాబేగం తదితరులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురం వద్ద వారు ఆయనను కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఆర్‌టీలకు బేసిక్ వేతనాలు ఫిక్స్ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో ఉన్న 76 గురుకుల పాఠశాలల్లో 236 మంది సిబ్బంది 2001 నుంచి సీఆర్‌టీలుగా పనిచేస్తున్నారని, తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని వాపోయారు. – చిత్తూరు అర్బన్



జననేతను చూడాలని..

వాల్మీకిపురంలో సురేష్‌కు చిన్న హోటలే జీవనాధారం. రెండు నెలల క్రితం మధుమేహ వ్యాధి ఎక్కువ కావడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరులోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో అతని కుడికాలును వైద్యులు తొలగించారు. అక్కడే చికిత్స పొందుతున్న సురేష్‌కు మంగళవారం తమ ఊర్లోకి జననేత వస్తున్నారని తెలిసింది. ఒక్కసారైనా తమ అభిమాన నాయకుడు జగన్ మోహన్‌రెడ్డిని చూడాలని నిశ్చయించుకున్నాడు. కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెంచి సోమవారమే ఇంటికి చేరుకున్నాడు. జగనన్నను కలిసి తన ముచ్చట తీర్చుకున్నాడు. ఇది తన జీవితంలో చిరకాలం గుర్తుండిపోతుందని సంతోషం వ్యక్తం చేశాడు.



దేశయ్య

"నేను పుట్టు గుడ్డివాడిని. జ
కునేందుకు ఎక్కడి నుంచో జగనన్న
తెలుసుకున్నా. ఆయన్ను ఎట్టా చూ
సామి గొంతు వింటే సాలనుకున్నా
నాడు. నాతో మాట్లాడినాడు. నా బ
ఇంతకన్నా ఏం కావాలి సామీ.." అ
చెందిన దేశయ్య తన సంతోషాన్ని
తన పిన్ని ఈశ్వరమ్మతో కలిసి రోడ్డు
నేత కోసం ఎదురు చూస్తున్నాడు..
హన్ రెడ్డి తన దగ్గరకు వచ్చి హత్తు
ఆనందానికి లోనయ్యారు.



ాదంపప్పును స్వీకరిస్తూ..



ఊరికి పండగొచ్చింది.. వాల్మీకిపురంలో స్వాగత తోరణాలు



ధైర్యాన్నిస్తూ..



లు తెలుసుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అన్నదాత నవ్వాలి..

కాశీరావు పేటలో జననేత వెంట నడుస్తున్న రైతన్న

ఆనంద హేల



వాల్మీకిపురం సమీపంలో అభిమానుల సందడి

మమతానురాగం



జగనన్నను కలిసిన అక్కాచెల్లెమ్మలు



ఆత్మీయ స్పర్శ.. జననేతతో కరచాలనం చేస్తూ..



అన్నొస్తున్నాడని.. వాల్మీకిపురంలో స్వాగతం పలికేందుకు నిరీక్షణ

కష్టాలు తెలుసుకుంటూ..



వాల్మీకిపురంలో సమస్యలు విన్నవిస్తున్న సోదరి

తీపి జ్ఞాపకం



జననేతతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

అక్షర స్వాగతం



అన్నయ్యకు పూల స్వాగతం

ఆత్మీయ పలకరింపు



కాశీరావుపేటలో అక్కాచెల్లెమ్మలను పలుకరిస్తూ..

హద్దులు దాటిన అభిమానం



జననేతతో కర్ణాటక రాష్ట్ర బస్సు కండక్టర్

సంతోషం!



ినాల బాధల్ని తెలుసు
వస్తా ఉండాడని
డలేను. కనీసం ఆ
. కానీ అన్న నన్ను తాకి
ాగోగులు అడిగినాడు.
అంటూ వాల్మీకిపురానికి
వ్యక్తంచేశారు. ఆయన
పక్కన నిలబడి జన
ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అటువైపు వెళుతున్న జగన్‌మో
కుని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆయన పట్టరాని

పరిహారం ఇవ్వలేదన్నా



‘‘అన్నా.. మాకుండేదే 30 గుంటలు. పొలాల్లో రోడ్డు వేయాలి.. భూములు తీసుకుంటామని అధికారులు నోటీసులిచ్చారన్నా. భూమికి ఎంత పరిహారం ఇస్తారు.. ఎప్పుడిస్తారు..? అని కూడా చెప్పలేదు..’’ అంటూ మదనపల్లె రూరల్ మండలంలోని అండవారి పల్లెకు చెందిన సుజాత తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పూలవాండ్లపల్లె సమీపంలో వారు జననేతను కలిశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పంట పొలాలు తీసుకుంటున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా తమకు మరెక్కడైనా భూములతో పాటు పరిహారం కూడా ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

ఊరి చివరనే పూరిపాకలు



‘సామీ మాది ఊరి బయట ఉన్న ఎస్సీ కాలనీ. పదిహేనేళ్లకు పైగా ఇక్కడే ఉన్నాం. రోడ్లు లేవు. నీళ్లు రావు. చాలా మందికి సొంతిళ్లు కూడా లేవు’ అంటూ మదనపల్లె రూరల్‌కు చెందిన సుగుణ ఇతర మహిళలు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా తమ ఊరి చివర వేచి ఉన్న మహిళల్ని జగన్‌మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కొంత దూరం ఆయనతో కలసి నడిచిన మహిళలు గ్రామంలోని సమస్యల్ని వివరించారు. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలన్నారు.

పాడి-పంట

పశువుల ఆరోగ్యంతోనే

అధిక పాల ఉత్పత్తి

కర్నూలు అగ్రికల్చర్ : అధిక పాల ఉత్పత్తి సాధించేందుకు మేలు జాతి పశువుల ఎంపిక ఎంత అవసరమో వాటి ఆరోగ్య సంరక్షణ కూడా అంతే ముఖ్యం. పశుపోషణలో శాస్త్రీయ యాజమాన్య పద్ధతులతోపాటు వాటి ఆరోగ్యం పట్ల కూడా రైతులు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని, అప్పుడే పాల ఉత్పత్తి ఆశాజనకంగా ఉంటుందని పశుసంవర్ధక శాఖ ఏడీ, వెలుగు డెయిరీ డీపీఎం డాక్టర్ నాగరాజు తెలిపారు. పాడి పశువుల ఆరోగ్యం, ప్రభావితం చేసే అంశాలను ఆయన వివరించారు.



పశుపోషణపై పశుసంవర్ధక శాఖ ఏడీ, వెలుగు డెయిరీ డీపీఎం డాక్టర్ నాగరాజు సూచనలు



పాడి పశువుల ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే అంశాలు..

పాడి పశువులు సక్రమంగా మేత మేస్తూ ఇతర ఇబ్బందులు లేకుండా, పాల దిగుబడి తగ్గకుండా ఉన్నట్లయితే ఆరోగ్యంగా ఉన్నట్లు. పశువుల ఆరోగ్యం, పాల ఉత్పత్తి.. వాటి వంశ పారంపర్య సామర్థ్యం, ఆరోగ్యంగా పెరగడం, పౌష్టిక విలువలున్న మేత, తగిన వాతావరణం, పరిసరాల పరిశుభ్రత, పరాన్న జీవుల బారిన పడకుండా ఉండటం, ఒత్తిడికి గురి కాకుండా ఉండటం తదితర అంశాలపై ఆధారపడి ఉంటుంది.

మేత, తాగునీరు...

పాడి పశువులకు మంచి పోషక విలువలు కలిగిన మేతను సరిపోయేంత ఇవ్వాలి. పశువు శరీర అవసరాని, పాల ఉత్పత్తికి సరిపడ మేత వేయాలి. ఒకవేళ చూడితో ఉన్నట్లయితే గర్భంలో పెరిగే పిండానికి అవసరమైన పోషకాహారాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే పరిశుభ్రమైన నీరు ఎల్లవేళలా అందుబాటులో ఉంచాలి.

పరిసరాల పరిశుభ్రత.. పాడి పశువులను పెంచే పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలి. సరైన గాలి, వెలుతురు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలి. మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దీంతో దోమలు, ఈగలు, కీటకాలను అరికట్టి కొన్ని వ్యాధులు బారినుంచి పశువులను కాపాడవచ్చు.

పశువుల్లో వచ్చే సాధారణ వ్యాధులు..

- సూక్ష్మ జీవులు(బాక్టీరియా) వల్ల గొంతువాపు, జబ్బవాపు, దొమ్మ, బ్రూసెల్లోసిస్ వ్యాధులు వస్తాయి.
- సూక్ష్మ జీవుల వల్ల గాలికుంటు, శ్వాసకోశ వ్యాధి, మశూచి వ్యాప్తి చెందుతాయి.
- అంతర పరాన్న జీవుల వల్ల కుందేటి వెర్రి(సర్రా), థైలేరియాసిస్, బెబీసియోసిస్, కార్జపు జలగ వ్యాధి, మూగబంతి వ్యాధులు సోకుతాయి.
- పాలజ్వరం, పొదుగు వాపు, చర్మవ్యాధులు సోకే ప్రమాదం కూడా ఉంది.

వాతావరణం..

విదేశీ ఆవులు వేడి వాతావరణాన్ని తట్టుకోలేవు. 50–60 శాతం సంకరజాతి జెర్సీ లేదా హెచ్ఎఫ్ జాతి ఆవులను ఎంపిక చేసుకోవడం మంచిది. పశువులను ఎండలో మేపకుండా ఇంటి వద్దనే చెట్ల నీడలో, పాక లేదా తాటాకు షెడ్ల కింద చల్లటి వాతావరణంలో ఉంచినట్లయితే అధిక పాల దిగుబడినిస్తాయి. గేదెలు నల్లటి చర్మం కలిగి ఉండటం వల్ల వేసవి తాపాన్ని తట్టుకోలేవు. అందుకు ఉదయం పూటనే మేతకు వదలాలి, ఎండ పెరిగాక ఇంటి వద్ద చల్లటి వాతావరణంలో పోషించినప్పుడే పాల ఉత్పాదకత కోల్పోకుండా మంచి దిగుబడినిస్తాయి.

పశువుల ఆరోగ్యంపై అవగాహన..

పశుపోషకులు ప్రతిరోజూ పాడి పశువులను గమనిస్తూ ఉండాలి. ఏవైనా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే తక్షణమే పశువైద్యునిచే చికిత్స చేయించాలి. పాడి పశువులు అంతర, బాహ్య పరాన్న జీవులకు లోనైనప్పుడు కూడా పాల ఉత్పత్తి తగ్గుతుంది. అశ్రద్ధ చూపితే అపార నష్టం కలిగే అవకాశం ఉంది. రోగానికి చికిత్స కన్నా నివారణ చర్యలు చేపట్టడం మంచిది. పాడి పశువులకు గొంతువాపు, జబ్బవాపు, గాలికుంటు తదితర అంటువ్యాధుల నివారణకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలి.

మరిన్ని సలహాలు, సూచనలకు 96189 66911 నంబరుకు ఫోన్‌లో సంప్రదించవచ్చు.

రమణీయం..

చౌడేశ్వరీదేవి రథోత్సవం



భక్తజనసంద్రం నడుమ రథోత్సవం

హనుమాపురం (పెద్దకడబూరు) : మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో వెలసిన చౌడేశ్వరీదేవి రథోత్సవం మంగళవారం రమణీయంగా సాగింది. ఉదయం పూజారి చంద్రప్ప అమ్మవారికి జలాభిషేకం, పంచామృతాభిషేకం, తులసి అర్చన, కుంకుమార్చన, పుష్పార్చన, ఆకుపూజ తదితర ప్రత్యేక కార్యక్రమాల అనంతరం మహామంగళహారతి నిర్వహించారు. సాయంత్రం పూజారి ఇంటి నుంచి మేటికుంభాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి రథానికి ప్రతేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి రథోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పూజారి మహేశ్వరి, గుంటెమ్మ, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కమిటీ సభ్యుడు వై.ప్రదీప్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పురుషోత్తంరెడ్డి, ఎమ్మిగనూరు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రుద్రగౌడ్ పాల్గొన్నారు.



రథోత్సవంలో పాల్గొన్న నాయకులు

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలిగా రాజేశ్వరి



అవుకు: మండల పరిధిలోని వేములపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రాజేశ్వరి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైనట్లు ఎంఈఓ శ్రీధర్ రావు తెలిపారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని బుధవారం సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో అవార్డు ప్రదానోత్సవం జరుగుతుందని చెప్పారు.

‘దళితులను బహిష్కరించిన వారిని శిక్షించాలి’



కులరాక్షసి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

కర్నూలు(న్యూసిటీ): రుద్రవరం మండల పరిధిలోని నక్కలదిన్నె గ్రామంలో దళితులను బహిష్కరించిన వారిని కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట మహాత్మగాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వర రావు మాట్లాడుతూ.. నక్కలదిన్నెలో దళితులకు తాగునీరు సరాఫరా చేయకుండా కొందరు పైపులైన్ బంద్ చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే విద్యుత్ సరఫరా నిలిపివేయించి దళితవాడను అంధకారంలోకి నెట్టారని ఆరోపించారు. నిత్యవసర సరుకులను కూడా ఇవ్వకుండా దుకాణాలను బంద్ చేయించడం సిగ్గు చేటన్నారు. అనంతరం కులరాక్షసి దిష్టి బొమ్మను దహనం చేశారు. ధర్నాలో కేవీపీఎస్ నగర అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మన్న, నరసింహులు, నాయకులు విజయ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభ ఏర్పాట్ల పరిశీలన



చర్చిస్తున్న ఎస్పీ, కలెక్టర్, ఎమ్మెల్యే

ఆత్మకూరు రూరల్: ఈ నెల7వ తేదీన సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు ప్రారంభించింది. మంగళవారం జిల్లా కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ గోపీనాథ్ జెట్టి, ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి.. సిద్ధాపురం చెరువు వద్ద కొనసాగుతున్న జంగిల్ క్లియరెన్స్ , ట్రయల్ రన్ పనులను పరిశీలించారు. అలాగే హెలీప్యాడ్ నిర్మాణానికి అనువైన స్థలాలను కూడా పరిశీలించారు. అనంతరం బైర్లూటిలో నిర్వహించనున్న జన్మభూమి – మా ఊరు కార్యక్రమం సభాస్థలాన్ని సందర్శిచారు. కార్యక్రమంలో డీఎస్పీలు మాధవరెడ్డి, బాబు ప్రసాద్, సీఐ బత్తల కృష్ణయ్య, ఎస్ఐలు పాల్గొన్నారు.

విత్తన ఉత్పత్తిదారులపై దాడులు తగదు



కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు) : విత్తన ఉత్పత్తిదారులపై అధికారుల దాడులు తగవని, దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి.రమేష్‌కుమార్, సుస్థిర వ్యవసాయ సహకార సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.శివరామ ప్రసాద్, సభ్యుడు, వేణుబాబు చెప్పారు. మంగళవారం కార్మిక, కర్షక భవన్‌లో వారు విలేకరుతో మాట్లాడుతూ.. బీటీ–3 అనేది హెర్బిసైడ్ టాల్ రెంట్ కాటన్ అనే ఒక రకపు మందని తెలిపారు. కలుపు మందును తట్టుకొని నిలబడగలిగే జీన్ అందులో ఉంటుందని, ఈ జీన్‌ను విత్తనంలో ఎక్కించే పరిజ్ఞానాన్ని ఏపీలోని శాస్త్రవేత్తలు, రైతులెవరూ వాడరన్నారు. ఈ నేపథ్యంలో బీటీ–3 సీడ్‌ను కర్నూలు రైతులు ఏ విధంగా ఉత్పత్తి చేయగలరని ప్రశ్నించారు. అసలు బీటీ–3 సీడ్ ఎక్కడి నుంచి వచ్చిందనే విషయాన్ని శోధించకుండా రైతులు, చిన్న వ్యాపారులపై దాడులు చేయడం ఎంత వరకు సబబన్ని ప్రశ్నించారు. అధికారులు రైతులపై దాడులను ఆపాలని డిమాండ్ చేశారు.

తప్పుల తడకగా రేషన్ కార్డులు

ఆందోళనలో లబ్ధిదారులు

కోడుమూరు రూరల్: జన్మభూమి కార్యక్రమంలో పంపిణీ చేస్తున్న రేషన్ కార్డులు తప్పుల తడకగా ఉండటంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం నుంచి అధికారులు జన్మభూమి –మా ఊరు కార్యక్రమం ప్రారంభించారు. గతంలో దరఖాస్తు చేస్తుకున్న వారికి ఈ జన్మభూమి గ్రామసభల్లో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్నారు. అయితే, సగానికి పైగా కార్డుల్లో వివరాలు తప్పుగా ఉన్నాయి. అయినా అధికారులు అలాగే లబ్ధిదారులకు అందజేస్తున్నారు. కొన్ని కార్డుల్లో కుటుంబ సభ్యుల గ్రూపు ఫొటో ఉన్నా సభ్యుల పేర్లు, వివరాలు లేవు. మరికొన్ని కార్డుల్లో భార్య, భర్త పేరు లేకపోవడం, ఒకటే పేరు మీద రెండు కార్డులు మంజూరు కావడం వంటి తప్పిదాలు చోటుచేసుకున్నాయి.



కుటుంబ సభ్యుల వివరాలు లేకుండా ముద్రితమైన రేషన్‌కార్డులు

కోడుమూరు మండలం అమడగుంట్ల గ్రామంలో అధికారులు కొత్తగా మంజూరైన 45 రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఇందులో 26 కార్డులు తప్పులు తడకగా ముద్రితమై ఉన్నాయి. దీంతో లబ్ధిదారుల్లో కొత్త కార్డు వచ్చిందన్న ఆనందం కన్నా తమ కుటుంబ సభ్యుల వివరాలు లేవనే ఆందోళన కనిపించింది. లబ్ధిదారులు సమస్యను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా మీసేవా కేంద్రాలకు వెళ్లి తప్పులను సరిచేసుకోవాలని సూచించారు.

కార్డు చెల్లదంటున్నారు



గతేడాది జన్మభూమి సభలో మా కుటుంబానికి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డు (జేఏపీ131904700032) మంజూరు చేసింది. అయితే ఆ కార్డు తీసుకొని సరుకుల కోసం రేషన్ దుకాణానికి వెళ్తే మిషన్‌లో వివరాలు లేవని సరుకులు వేయడం లేదు. కార్డు చెల్లక మా పిల్లలకొచ్చే స్కాలర్‌షిప్ కూడా కోల్పోయాం. జన్మభూమి సభలో ఫిర్యాదు చేస్తేనైనా సరి చేస్తారేమోనని అర్జీ తీసుకొచ్చా. ప్రభుత్వం ఇలాంటి కార్డులిచ్చి ఎందుకు ఇబ్బందులు పెట్టాలి?.

– సునీతమ్మ, అమడగుంట్ల

కర్నూలు అర్బన్‌కు ప్రాథమిక ప్రకటన

30 రోజుల్లో అభ్యంతరాలు, సలహాలు, సూచనలకు అవకాశం

కర్నూలు(అగ్రికల్చర్): కర్నూలు అర్బన్, రూరల్ మండలాల ఏర్పాటుకు రాష్ట్ర భూపరిపాలన శాఖ ముఖ్య కమిషనర్(సీసీఎల్ఏ) ప్రాథమిక ప్రకటన (ప్రిలిమినరీ నోటిఫికేషన్) జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం జీవో ఆర్‌టీ నంబర్ -9 ఇచ్చారు. రూల్ 4 ఆఫ్ ది ఏపీ డిస్ట్రిక్ట్ పార్మేషన్ రూల్స్ ప్రకారం ఈ నోటిఫికేషన్ జారీ అయ్యింది. ఇందుకు సంబంధించి తెలుగు, ఇంగ్లిషులో గెజిట్ ప్రచురించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసిన రోజు నుంచి 30 రోజుల్లో అర్బన్, రూరల్ రెవెన్యూ మండలాల ఏర్పాటుపై అభ్యంతరాలు, సూచనలు, సలహాలు ఇవ్వొచ్చని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 54 రెవెన్యూ మండలాలు ఉన్నాయి. కర్నూలు అర్బన్ మండలం ఏర్పాటుతో వీటి సంఖ్య 55కు చేరనుంది. ప్రస్తుతం కర్నూలు మండలంలోని అర్బన్ ప్రాంతం మొత్తం ప్రత్యేక రెవెన్యూ మండలం అవుతుంది. ఉగాది నాటికి ఇది ఏర్పాటయ్యే అవకాశం ఉంది.

సాక్షి క్లాసిఫైడ్స్

Automobiles

DRIVING SCHOOL

■ మహిళలకు శుభవార్త! ఫ్రెండ్స్ డ్రైవింగ్ స్కూల్, కర్నూలు నగరంలో 2 వీలర్ శిక్షణ లేడీ ట్రైనర్ ద్వారా 9 సం॥లు అనుభవం గల మహిళ ద్వారా శిక్షణ ఇవ్వబడును. ఆషా-79972 71644, 79970 88037. [L-700525]

Education

■ 2 సం॥రాల B.Ed సీటు కేవలం రూ॥ 25,000 మాత్రమే D.Ed సీటు (TTC) కేవలం 35,000 మాత్రమే. సంప్ర: సెల్ : 9000071144, 9908804343, 9059143 961 [T-0885375]

PG DISTANCE & EVENING COLLEGE

■ M.SC-MATHS, STATISTICS, PSYCHOLOGY, COMPUTER, IT, BOTANY, ZOOLOGY, BIOTECH, CHEMISTRY, BLISC, LLM, MBA, M.COM, MA, MCA, PG DIPLOMA, శ్రీ విజయదుర్గ డిగ్రీ కళాశాల, కో-ఎడ్యుకేషన్, 83094 04825, KNL. [L-603994]

COMPUTER EDUCATION

■ IT WISDOM (NEW YEAR OFFER UPTO 30% DIS.) M.S.Office, Photoshop, P.C H.W & N.W, C, C++, JAVA, .Net, Oracle, AUTOCAD, Tally, DTP, DCA, ADCA, PGDCA etc, KNL - 97041 12524. [L-700534]

DISTANCE EDUCATION

■ NIOS ద్వారా 10th, ఇంటర్ ఒకే సం॥ & డిగ్రీ R.U. ద్వారా అన్ని గ్రూప్స్ పై చదువులకు, ప్రమోషన్స్‌కు ఉపయోగం. పల్లవి ఎడ్యుకేషనల్ అకాడమి. కర్నూలు : సెల్: 99496 64468, 91827 53543. [L-603987]

Real Estate

■ కొత్త బస్టాండుకు దగ్గరలో వాయిదా పద్ధతిలో షాపులు అమ్మకానికి కలవు & కర్నూలుకు అతి సమీపంలో ఓపన్ ప్లాట్లు వాయిదాల పద్ధతిలో కలవు. గుత్తి పెట్రోల్ బంక్ నుండి 3 కి.మీ దూరంలో గేటెడ్ కమ్యూనిటీ హౌసెస్ కలవు. 33x40, బ్యాంక్ లోన్ కలదు. క్రిష్ణమూర్తి-95330 49765. [L-700548]

PLOT FOR SALE

■ కర్నూలు-నంద్యాల హైవే @ ఓర్వకల్లు దగ్గర DTCP అప్రూవల్ 5 ప్లాట్లు, రోడ్డు ఫేసింగ్ (23 సెంట్లు) ఒక సెంటు ధర 85,000/- ఫిక్స్‌డ్. 90000 12411, 99481 11099. [L-603968]

■ ప్లాట్లు... ప్లాట్లు... ప్లాట్లు.. కొనబడును. అమ్మబడును. కొనిచ్చి అమ్మబడును. గవర్నమెంట్ ఎంప్లాయిస్‌కు EMI కలదు. DTCP అప్రూవల్ ప్లాట్లకు మాత్రమే బ్యాంక్ లోన్ కలదు. సెల్: 81796 09214. [L-700552]

HOUSE FOR SALE

■ నందికొట్కూరు రోడ్ నందు గోపి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ వారి శ్రీ కైలాసగిరి హోమ్స్ నందు డుప్లెక్స్ & ఇండిపెండెంట్ హౌసెస్ తక్కువ ధర, ఎక్కువ నాణ్యతతో అందిస్తున్నాము. 88863 23421 [L-603990]

Services

BUSINESS SERVICES



LOANS

■ కేవలం రూ. 1/- వడ్డీతో (గవర్నమెంట్ ఎంప్లాయిస్ & బిజినెస్ పీపుల్స్‌కు) లోన్స్ ఇవ్వబడును. (1 లక్ష నుండి 5 లక్షల వరకు) సంప్ర: ప్రేమ్, నంద్యాల, కర్నూలు - 70367 55734. [L- 700535]

GOLD FINANCE

■ Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617542]

BUSINESS OFFER

■ మోను క్యాండిల్స్, నంద్యాల చెక్‌పోస్టు, కర్నూలు. ఇంట్లోనే ఉండి మైనపు వత్తులు తయారు చేసి రోజుకు 400-800 వరకు సంపాదించే అవకాశం. అచ్చు, మైనం సప్లై చేయబడును. అగ్రిమెంట్ కలదు. 90595 81265. [L- 700520]

■ మైనపు వత్తులు తయారు చేసి రోజూ అధిక ఆదాయం సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నో చార్జెస్. శ్రీమాధా కాండిల్స్. ఫోన్: 75501 73997 / 75501 73998. [V- 688774]

■ శశిశ్రీ క్యాండిల్స్&అగరబత్తులు,కప్పుసాంబ్రాన్ని తయారి నేర్పించబడును. అచ్చులు, ముడిసరుకులు హోల్‌సేల్ ధరకు అమ్మబడును. తయారు చేసిన వాటిని కొనబడును.9542424959, 7097835856. [T-0890834]

AYURVEDA

■ శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

SEPTIC TANK



■ సెప్టిక్‌ట్యాంక్ నిండినదా! కేవలం 10 ని॥లలో హై పవర్ మిషన్‌తో క్లీన్ చేయబడును & మినీ లారీలు బాడుగకు ఇవ్వబడును. శ్రీసాయి సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ & మినీ లారీ ట్రాన్స్‌పోర్ట్, బంగారుపేట, R.S.రోడ్, కర్నూలు. 94405 88660, 98492 29717. [L-603993]

Wanted

■ కర్నూలు జిల్లా బ్రాంచి ఆఫీస్‌లో పని చేయుటకు స్త్రీ, పురుషులకు ఉద్యోగాలు కలవు. అర్హత: 9th, 10th, ఇంటర్ పాస్/ఫెయిల్, ఎటువంటి ఫీజు అవసరం లేదు. సెల్: 80083 06119. [L-688699]

■ గోపి ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్ నందు పనిచేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, మేనేజర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. పనిమనిషి కావలెను. బిషప్ చర్చి ఎదురుగా, నంద్యాల రోడ్, కర్నూలు. 91337 15733 [L-603989]

■ సోలార్ కంపెనీ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 15 వేలు + రూం ఫ్రీ. ఇంటర్వ్యూ: 4,5-01-18, సంప్ర: నవత ట్రాన్స్‌పోర్ట్ opp: విద్యుత్ భవన్, కొత్త బస్టాండ్ కర్నూలు. 70327 82366. [L-700551]

■ కర్నూలు ప్రముఖ కాలేజీలో పని చేయుటకు లెక్చరర్స్, వార్డెన్స్, లేడీస్ హాస్టల్‌కు లేడీ కేర్ టేకర్స్, కంప్యూటర్ తెలిసిన రిసెప్షనిస్టు కావలెను. 93983 25650, 70137 84888. [L-700504]

■ జిల్లాలోని Ltd కంపెనీలకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్ అర్జంటుగా కావలెను. ఆకర్షణీయమైన జీతం, రూం+భోజనం ఫ్రీ Ph: 96406 56625, 96407 05668 [G-549]

■ జాబ్ గ్యారెంటి మీ జిల్లాలో నూతనంగా ప్రారంభించిన కం॥లో సూపర్‌వైజర్లు, టింలీడర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్లు కావలెను. జీ॥10,000 పైన OT+బోనస్ 2వేలు రూం+మీల్స్ ఫ్రీ సం॥ 9703417043, 8367642170 [C-699302]

■ Ltd & MNC కంపెనీలకు జిల్లాలోని మండలాలు వారిగా పని చేయుటకు కంపెని సూ॥వైజర్స్(34), ఫీల్డ్ ఆఫీసర్స్-27, ఇన్‌చార్జెస్-19, ప్యాకర్స్-43, స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age: 18-35, Qul: 7th-డిగ్రీ. Ph: 9133611487, 8096801953 [G-550]

■ బనగానపల్లె జీవన్ హోమియోస్టోర్‌లో పనిచేయుటకు కంప్యూటర్ ఫ్యాకల్టీ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర : 9010085974. [A-304]

■ Kurnoolలో Master Minds విద్యాసంస్థ నందు పనిచేయుటకు Male Marketing Executives కావలెను. Working Period Jan-18 to June 2018. Qualification: Inter/Degree. Two Wheelar Must. Salary: 10000/- to 12000/-+ Petrol Allowance ఇవ్వబడును. Cell: 92487 33342 [G-1015]

■ ఉద్యోగాలు: కర్నూల్, ఆధోనిలో YMMC కంపెనీలో 10th,ఇంటర్,డిగ్రీ, 28 సం.లోపు యువతీ,యువకులకు ఉద్యోగ అవకాశాలు కలవు. నో ఫీ, రూం ఫ్రీ. ✆ 9177342337. [T-0890794]

■ ఉద్యోగాలు Govt. Reg సంస్థలో మీ మండలాల వారిగా D.O. ఉద్యోగాలు చేయుటకు 10 to డిగ్రీ స్త్రీ/పు॥ కావలెను. జీతం 9000/- వెంటనే ఫోన్/మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. శ్రీనివాస గ్రూప్స్ హన్మకొండ. WGL సెల్: 7893866238 [WA-561]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286312, 7097286317. [H-695926]

■ SSగ్రూపు కం॥లో Allసూపర్‌వైజర్స్, B.Sc. కెమిస్ట్రీ, హెల్పర్స్, అర్జెంటుగా కావలెను. జీ: 13,000-16,000,రూం+మీసౌకర్యం.Qly: 5th - డిగ్రీ, S.S. గ్రూప్ 2-4-1033, సమత పురి కాలనీ, Hyd. 9553632447, 9553633437. [H-695588]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సింది గా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రెడ్ల సంఘటితం కావాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రెడ్ల సమైక్య సేవా సంఘం నేతలు, అధికారులు

కర్నూలు(అర్బన్): జిల్లాలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారందరూ సంఘటితంగా ఉండడంతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని రెడ్ల సమైక్య సేవా సంఘం నేతలు కోరారు. మంగళవారం సాయంత్రం స్థానిక బళ్లారిచౌరస్తాలోని సూరజ్‌గ్రాండ్ హోటల్ సమావేశ భవనంలో రెడ్ల సమైక్య సేవా సంఘం ఆధ్వర్యంలో 2018 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థ కమిషనర్ హరినాథ్‌రెడ్డి, డ్వామా పీడీ డా సీహెచ్ పుల్లారెడ్డి, కల్లూరు తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి, డా. లక్కిరెడ్డి అమరసింహారెడ్డి, కేవీఎస్‌ఆర్ విద్యాసంస్థల అధినేత డా కేవీ సుబ్బారెడ్డి, లయన్ విజయ్‌కుమార్‌రెడ్డి, హాజరయ్యారు. సంఘం అధ్యక్షులు కె.పరమేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నేతలు మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తులో పలు సేవా కార్యక్రమాలను చేపడతామన్నారు. కార్యక్రమంలో సంఘం ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు సురేష్‌కుమార్‌రెడ్డి, అశోక్‌వర్ధన్‌రెడ్డి, సలహాదారుడు ఆర్.ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘ప్రైవేటు యాజమాన్యాల కోసమే నేషనల్ కమిషన్ బిల్లు’

కర్నూలు(హాస్పిటల్): ప్రైవేటు మెడికల్ కళాశాలల యాజమాన్యాల కోసమే కేంద్ర ప్రభుత్వం నేషనల్ కమిషన్ బిల్లు(ఎన్‌ఎంసీ) తీసుకొస్తోందని ఏపీ మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట్ మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఎన్‌ఎంసీకి వ్యతిరేకంగా వైద్యులు చేపట్టిన ఒకరోజు దేశవ్యాప్త సమ్మెకు మెడికల్ రెప్ యూనియన్ మద్దతు తెలిపిందని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీలు ప్రారంభించే ముందు ముందస్తు అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదనట్టుగా బిల్లులో ఉందని, దీనివల్ల వైద్య విద్య సామాన్యులకు అందుబాటులో ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఏపీటీఎస్‌ఏ క్యాలెండర్ ఆవిష్కరణ

కర్నూలు(అగ్రికల్చర్): ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ సర్వీస్ అసోసియేషన్ ముద్రించిన టేబుల్ క్యాలెండర్‌ను జిల్లా ట్రెజరీ ఉప సంచాలకులు శివార్జునరావు విడుదల చేశారు. మంగళవారం తన చాంబరులో జరిగిన కార్యక్రమంలో వీటిని జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌తో కలసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏడీ, ఏటీఓ, ఎస్‌టీఓలు పాల్గొన్నారు.

5న జిల్లా రెజ్లింగ్ జట్ల ఎంపిక

కర్నూలు (టౌన్): స్థానిక స్పోర్ట్సు అథారిటీ ఔట్‌డోర్ స్టేడియంలో ఈ నెల 5న ఉదయం తొమ్మిది గంటలకు జిల్లా స్థాయి రెజ్లింగ్ జట్లను ఎంపిక చేస్తున్నట్లు జిల్లా రెజ్లింగ్ క్రీడల నిర్వహణ కార్యదర్శి కాటెపోగు మల్లికార్జున మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికయిన జిల్లా జట్లు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటాయని వెల్లడించారు. సబ్‌జూనియర్ పోటీలు ఈనెల 10 నుంచి 12 వరకు ఒంగోలులో, జూనియర్స్ పోటీలు ఈ నెల 20 నుంచి 22 వరకు కడపలో జరుగుతాయని తెలిపారు.

6 నుంచి మున్సిపాలిటీలు, దేవాలయాల ఆడిట్

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాలోని మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, దేవాలయాల్లో ఈ నెల 6 నుంచి ఆడిట్ చేపట్టనున్నట్లు స్టేట్ ఆడిట్ జిల్లా అధికారి శ్యామలాజ్యోతి తెలిపారు. మంగళవారం ఆమె ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. 2016-17లో జరిగిన లావాదేవీలకు సంబంధించిన ఆడిట్‌ను మార్చి చివరిలోపు పూర్తి చేయనున్నామని తెలిపారు. వీటిని ఆడిట్ చేసేందుకు ఇప్పటికే ఆడిటర్లకు తగిన శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్, మార్కెట్ కమిటీలు, జిల్లా గ్రంథాలయ సంస్థ, ఎంప్లాయీస్ వెల్ఫేర్ ఫండ్, రైతుబజార్ల ఆడిట్ పూర్తి అయిందని, ఈ వివరాలను ప్రస్తుతం క్రోడీకరిస్తున్నామని తెలిపారు. నిధులు దుర్వినియోగం చేసిన గ్రామ పంచాయతీలకు త్వరలోనే సర్‌చార్జి సర్టిఫికెట్లు జారీ చేయనున్నామని తెలిపారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

కర్నూలు సిటీ: కేవీఆర్ మహిళ డిగ్రీ కాలేజీలో జన్మభూమి–మా ఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాంఘిక సంక్షేమంపై విద్యార్థులకు అవగహన కల్పించారు. ఈ కార్యక్రమానికి లోక్అదాలత్ జడ్జి ఎంఎ సోమశేఖర్ అతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళా చట్టాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాది తిరుపతయ్య, రిటైర్డ్ డీఎస్పీ పాపారావు, ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ కో–ఆర్డినేటర్లు డా.ఎం ఫామిదాబేగం, ఆర్.వినోలియా, వాసినిదేవి పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్, వెల్డింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

కర్నూలు (ఓల్డ్సిటీ): ఎలక్ట్రికల్, వెల్డింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు డాన్బొస్కో టెక్నికల్ స్కూల్ డైరెక్టర్ ఫాదర్ ఫిలిప్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వయస్సు 18 నుంచి 35 సంవత్సరాల లోపు ఉండి, ఐటీఐ, పాలిటెక్నిక్ పాస్ లేక ఫెయిల్ అయిన అభ్యర్థులు అర్హులన్నారు. ఆయా కోర్సులతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం, స్పోకెన్ ఇంగ్లిష్, ఇంటర్వ్యూ స్కిల్స్, సాఫ్ట్స్కిల్స్ కూడా నేర్పించనున్నట్లు పేర్కొన్నారు. జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీ ఎదురుగా ఉండే తమ సంస్థను నేరుగా, లేదా 92469 20924, 73866 50876 ఫోన్ నంబర్లకు సంప్రదించాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంత యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో సూచించారు.

గ్లోబల్ ఎడ్జ్కు జి.పుల్లయ్య విద్యార్థుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో కాలేజీ ప్రిన్సిపాల్ సి. శ్రీనివాసరావు

కర్నూలు సిటీ: ప్రముఖ బహుళ జాతీయ సంస్థ గ్లోబల్ ఎడ్జ్ నిర్వహించిన ప్రాంగాణ నియమకాల్లో స్థానిక జి.పుల్లయ్య ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు ఎంపికైనట్లు ఆ కాలేజీ కార్పొరేట్ వ్యవహారాల అధికారి డా.గిరిధర్కుమార్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రానిక్ ఇంజినీరింగ్ చదువుతున్న ప్రణతి, శిల్ప, తేజశ్విని అనే విద్యార్థులు ఉద్యోగాలను ఎంపిక అయ్యారన్నారు. వీరికి సంవత్సరానికి 3 లక్షల వేతనం ఇస్తారన్నారు. ఈ విద్యార్థులను రవీంద్ర విద్యా సంస్థల చైర్మన్ జి.వి.ఎం మోహన్కుమార్, ప్రిన్సిపాల్ డా.సి శ్రీనివాసరావు, డీన్ డా.ఎస్ ప్రేమ్కుమార్ అభినందించారు.

అందరి సహకారంతో వేడుకలు ప్రశాంతం

కల్లూరు (రూరల్) : అందరి సహకారంతో నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా నిర్వహించామని టూ టౌన్ సీఐ డేగల ప్రభాకర్ అన్నారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా నిర్వహించిన సీఐ, సిబ్బందికి టూ టౌన్ పోలీస్ స్టేషన్లో మంగళవారం సీవీరామన్ కాలేజీ యాజమాన్యం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను పాటించి.. పాశ్చాత్య ధోరణులను విడనాడాలన్నారు.

రైతు బజారులో కూరగాయల ధరలు

టమాట రూ.05, వంకాయ రూ.12–16, బెండకాయలు రూ.26, పచ్చిమిర్చి రూ.20, కాకరకాయలు రూ.30, బీరకాయలు రూ.30–38, క్యాలీఫ్లవర్ రూ.22, క్యారెట్ రూ.34, క్యాబేజీ రూ.16, బీన్స్ రూ.40, దొండకాయలు రూ.20, ఆలుగడ్డలు రూ.20, ఉల్లిగడ్డలు రూ.30–36, చౌళకాయలు రూ.26, బుడంకాయలు రూ.10, సోరకాయలు రూ.10, దోసకాయలు రూ.16, చిక్కుడు రూ.24, బీట్రూట్ రూ.36, ముల్లంగి గడ్డలు రూ.36



గోరక్షణ శాలలో చండీ హోమం చేస్తున్న దృశ్యం

ఘనంగా చండీ హోమం

కర్నూలు(న్యూసిటీ): పెదపార్కు సమీపంలోని గోరక్షణశాలలో మంగళవారం చండీ హోమం నిర్వహించారు. ముందుగా గణపతి పూజలు జరిపారు. లోక కల్యాణం కోసం దేవాదాయ ధర్మాదాయ శాఖ సహకారంతో ఈ హోమం చేశారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం జిల్లా నాయకుడు చిలుకూరు భాస్కర్, చిలుకూరు కిరణ్, జవహర్బాబు, నరహరిప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

మాంటిస్సోరి స్కూల్ హెచ్ఎంకు అవార్డు



అవార్డు గ్రహీత కె.స్వర్ణలతను అభినందిస్తున్న మాంటిస్సోరి స్కూల్ ఉపాధ్యాయులు

కర్నూలు సిటీ : ఉత్తమ విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారని విద్యానగర్లోని మాంటిస్సోరి స్కూల్ హెచ్ఎం కె.స్వర్ణలతకు కేంద్ర స్థాయిలో ఆచార్య హస్తి అవార్డు దక్కింది. అంతర్జాతీయ కరుణా క్లబ్ ఆధ్వర్యంలో గత నెల 24,25 తేదీల్లో హరిద్వార్లో జరిగిన 20వ అంతర్జాతీయ సదస్సులో ఈ అవార్డు ప్రకటించారు. ఈనేపథ్యంలో మంగళవారం ఆ స్కూల్లో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఆ విద్యా సంస్థల అధినేత కె.వి. రాజశేఖర్, ముఖ్య సలహాదారులు డా.కె. కృష్ణమోహన్ పాల్గొని ప్రధానోపాధ్యాయురాలుగా కె.స్వర్ణలత అందించిన సేవలను కొనియాడారు. విద్యతో పాటు, సహ పాఠ్య కార్యక్రమాలు, సామాజిక సేవలో ఉపాధ్యాయులను, విద్యార్థులను భాగస్వాములు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. హరిద్వార్ సదస్సుకెళ్లిన ఉపాధ్యాయులు ఆర్.మహేశ్వరి, కె.అరుణ, మహబూబ్బాషా, అయ్యన్నగౌడులను కూడా వారు అభినందించారు. కార్యక్రమంలో ఆ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

4న గురుకులంలో స్పెల్ బీ

పాణ్యం: మండల పరిధిలోని నెరవాడ మెట్ట వద్ద ఉన్న గురుకుల పాఠశాలలో ఈ నెల 4న ఇంగ్లిష్ స్పెల్బీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కో–ఆర్డినేటర్ ప్రసునా మంగళవారం తెలిపారు. గత నెల నుంచి స్పెల్ బీకి సంబంధించి విద్యార్థులకు ప్రత్యేకంగా ఇంగ్లిష్ భాషలోనే మాట్లాడి, డెమో ఇచ్చేలా తయారు చేశామన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు 4న జరిగే జిల్లా స్పెల్బీ కార్యక్రమంలో మొత్తం 10 గరుకుల పాఠశాలల నుంచి 50 మంది విద్యార్థులు, 15మంది ఉపాధ్యాయులు పాల్గొంటారని పేర్కొన్నారు.

అధికారులను నిలదీసిన సీపీఎం

కల్లూరు అర్బన్: 19వ వార్డు గణేష్నగర్లో మంగళవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో సీపీఎం నాయకులు అధికారులను సమస్యలపై నిలదీశారు. గతేడాది జన్మభూమిలో ఇచ్చిన దరఖాస్తులకు సమాధానం చెప్పాలని సీపీఎం కల్లూరు నగర కార్యదర్శి టి రాముడు, నాయకులు సాయిబాబా, సి. వీరన్న డిమాండ్ చేశారు. పందిపాడు, జగన్నాథగట్టుపై 10 వేలమంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని, లబ్ధిదారులకు ఇంతవరకు స్థలాలు చూపించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

విజేతగా బానుముక్కల వృషభాలు

ఓర్వకల్లు: పూడిచెర్ల గ్రామంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎద్దులు బండలాగుడు పోటీల్లో బానుముక్కల వృషభాలు ప్రథమ విజేతగా నిలిచాయి. సకల జనుల మాత మహోత్సవాల సందర్భంగా స్థానిక ఆర్సీఎం చర్చి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోటీల్లో 14 జతల ఎడ్లు పాల్గొన్నాయని నిర్వాహకులు పెద్ద మల్లకల్లు తెలిపారు. ఇందులో బనగానపల్లె మండలం, బానుముక్కల గ్రామానికి చెందిన రాజేశ్వరి ఎద్దులు నిర్ణీత సమయానికి 4742 అడుగుల దూరంలాగి తొలి స్థానం దక్కించుకోగా దాతలు రు.30 వేలు ప్రదానం చేశారు.

మానవ సేవే మాధవ సేవ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న బాబూజీ

కర్నూలు (ఓల్డ్సిటీ): మానవ సేవే మాధవ సేవ అని శాంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎస్.ఎం.డి.బాబూజీ పేర్కొన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో జొహరాపురం విజయా టాకీస్ సమీపంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసి, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ అమృత, ట్రస్టు సభ్యులు చంద్ర, రియాజ్బాషా తదితరులు పాల్గొన్నారు.

ఇస్కాన్లో వైద్యశిబిరం



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

కర్నూలు(హాస్పిటల్): కర్నూలులోని ఇస్కాన్ ప్రచార కేంద్రంలో మంగళవారం మైక్యూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. క్యాంపు పోస్టల్ సూపరింటెండెంట్ కేవీ సుబ్బారావు ప్రారంభించారు. ఇలాంటి శిబిరాలు పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విద్యాసేవా సంస్థ అధ్యక్షుడు ఎన్జీ వీరన్న, వైద్యులు నవీన్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఇన్చార్జ్ పీఓగా ఇక్బాల్షఫి

కర్నూలు(అర్బన్): ఆర్టీసీ కర్నూలు రీజియన్ ఇన్చార్జ్ పీవోగా ఎం.ఇక్బాల్షఫికి బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ ఉన్న రెగ్యులర్ పీవో సర్దార్హుసేన్ను ఇటీవలే నంద్యాల డీఎంగా బదిలీ చేయడంతో ఆయన మంగళవారం రిలీవ్ అయ్యారు. ఈ కారణంగా ఆర్ఎం కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్గా పని చేస్తున్న ఇక్బాల్షఫికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆర్ఎం చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు.

నవ్యాంధ్ర టీచర్స్ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న కాలేజీ ప్రిన్సిపాల్ రాఘవరెడ్డి, తదితరులు

కర్నూలు సిటీ: స్థానిక ఐఏఎస్ఈ (ప్రభుత్వ బీఈడీ కాలేజీ)లో మంగళవారం ఆ కాలేజీ ప్రిన్సిపాల్ ఎ.రాఘవరెడ్డితో నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో ఆ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ సలహాదారులు ఎం.బాలన్న, వి.ధనుంజయరెడ్డి, పి.వి. ఈశ్వరయ్య, ఎం.విజయ్కుమార్, వసుంధరరాణి, కాలేజీ అధ్యాపకులు పి.వసుంధరాదేవి, తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కర్నూలు (సిటీ): డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్లను డీఈఓ తహెరా సుల్తానా మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రత్నం ఏసేపు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.కృష్ణ, గట్టు తిమ్మప్ప, ఇతర నాయకులు అల్లాబాక్ష్, ముద్దు రంగప్ప, అబ్రహం లింకన్, మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?




యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల



సరూప త్రిభుజాలు

సమస్యలు-సమాధానాలు

1. 4 మీటర్లు, 6 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు 25 మీటర్ల దూరంలో నిటారుగా ఉన్నాయి. మొదటి స్తంభం కొనను రెండో స్తంభం పాదంతో, రెండో స్తంభం కొనను మొదటి స్తంభం పాదంతో కలిపే రేఖల ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?



జ. రెండు స్తంభాల ఎత్తులు AB = 4 మీ, CD = 6 మీ. అనుకోండి. భూమి నుంచి ఖండన బిందువు ఎత్తు PQ= z మీ. అనుకుంటే

ΔPQB, ΔCDBల్లో $\angle B = \angle B$ (ఉమ్మడి కోణం)

$\angle BQP = \angle BDC = 90^\circ$

కో.కో. నియమం ప్రకారం

ΔPQB ~ ΔCDB అవుతుంది.

అప్పుడు

$\frac{BQ}{BD} = \frac{PQ}{CD} = \frac{z}{6}$ —— (1) ఇదేవిధంగా

ΔPQD~ΔABD

అని చూపొచ్చు. అప్పుడు

$\frac{QD}{BD} = \frac{PQ}{AB} = \frac{z}{4}$ —— (2)


1, 2 లను కలిపితే $\frac{BQ}{BD} + \frac{QD}{BD} = \frac{z}{6} + \frac{z}{4}$

$\Rightarrow \frac{BQ+QD}{BD} = z\left(\frac{1}{6}+\frac{1}{4}\right)$

$\Rightarrow \frac{BD}{BD} = z\left(\frac{2+3}{12}\right) \Rightarrow 1 = z\left(\frac{5}{12}\right)$

$\Rightarrow z = \frac{12}{5} \times 1 = 2.4$ మీ.


■ గమనిక: ఈ సమస్యను పోలి ఉన్న సమస్య.. AB, CD, PQలు BDకి గీసిన లంబాలు AB=x, CD= y, PQ=z అయితే $\frac{1}{x}+\frac{1}{y}=\frac{1}{z}$ అని చూపండి అనే సమస్యతో పోలి ఉంటుంది.




2. ΔABCలో DE||BC, $\frac{AD}{DB} = \frac{3}{4}$, AC=15 సెం.మీ., అయితే AE విలువ ఎంత?

3. ΔABCలో DE||BC, AD= 4x–3, AE=8x–7, BD= 3x–1, CE= 5x–3 అయితే x విలువ కనుగొనండి.

4. కింది పటంలో AB||CD||EF, AB = 7.5 సెం.మీ. DC = y సెం.మీ., EF = 4.5 సెం.మీ., BC = x సెం.మీ. అయితే x, y విలువలు కనుగొనండి.



5. కింది పటంలో A, B, Cలు వరుసగా OP, OQ, ORలపై బిందువులు. AB||PQ, AC||PR అయితే BC||QR అని చూపండి.



పైథాగరస్ సిద్ధాంతం (బౌధాయన సిద్ధాంతం)


'లంబకోణ త్రిభుజంలో కర్ణం మీద వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.'

విపర్యయంగా 'ఒక త్రిభుజంలో ఒక భుజం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానమైతే అది లంబకోణ త్రిభుజం.'

లంబకోణ త్రిభుజం ΔABCలో

∠B =90⁰ అయితే..


$(AC)^2 = (AB)^2+(BC)^2$



మాదిరి ప్రశ్నలు

1. 5 మీటర్లు, 12 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు నిటారుగా ఒక చదునైన నేలపై ఉన్నాయి. భూమిపై ఆ రెండు స్తంభాల అడుగు భాగాల మధ్య దూరం 12 మీటర్లు అయితే ఆ రెండు స్తంభాల పై భాగాల మధ్య దూరం ఎంత?

జ.



AB, CD రెండు స్తంభాలు అనుకుంటే..

దత్తాంశం ప్రకారం AB = 5 మీ., CD = 12 మీ.

నేలపై స్తంభాల మధ్య దూరం CD = 24 మీ.

పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం AC = x మీ. అనుకుంటే..

పటం నుంచి AE = 24 మీ.,

CE = CD–DE =12 – 5 = 7 మీ.


లంబకోణ త్రిభుజం ΔAECలో పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం

$x^2 = 24^2 + 7^2 \Rightarrow x^2 = 24^2 + 7^2$

$\Rightarrow x^2 = 625 \Rightarrow x = 25$

∴ పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం = 25 మీ.

2. లంబకోణ త్రిభుజం ABCలో లంబకోణ శీర్షం C వద్ద ఉంది. P, Qలు వరుసగా AC, BCలపై ఉన్నాయనుకోండి. అయితే $AQ^2+BP^2= AB^2+PQ^2$ అని చూపండి.



జ. లంబకోణ త్రిభుజాలు ΔACQ, ΔPCB ల నుంచి

$(AQ)^2=(AC)^2 + (QC)^2$,

$(BP)^2 = (BC)^2 + (CP)^2$


$\Rightarrow (AQ)^2 + (BP)^2 = [(AC)^2+(QC)^2] + [(BC)^2+ (CP)^2] =$

$[(AC)^2+(BC)^2] + [(QC)^2+(CP)^2]$

$= AB^2 + PQ^2$

(∵ లంబకోణ త్రిభుజం ABC, PQC ల నుంచి $AB^2= AC^2+BC^2$, $PQ^2= PC^2+ QC^2$)

3.



పై రాంబస్‌లోని రెండు కర్ణాలు వరుసగా 24 సెం.మీ., 10 సెం.మీ. అయితే దాని భుజం పొడవు కనుక్కోండి.

జ. రాంబస్‌లో కర్ణాల వర్గాల మొత్తం.. భుజాల వర్గాల మొత్తానికి సమానం. అంటే..

$(AC)^2+(BD)^2 =$

$(AB)^2+(BC)^2+ (CD)^2 +(DA)^2$

రాంబస్‌లో AB= BC= CD=DA కాబట్టి

$(AC)^2+(BD)^2=$

$(AB)^2+(AB)^2+(AB)^2+(AB)^2 = 4AB^2$

$\Rightarrow (24)^2+(10)^2= 4(AB)^2$


$\Rightarrow 576+100 = 4(AB)^2$

$\Rightarrow 676 = 4(AB)^2 \Rightarrow 169 = (AB)^2$

∴AB = 13 సెం.మీ.

4. 5 సెం.మీ., 12 సెం.మీ., 13 సెం.మీ. భుజాల పొడవులుగా ఉన్న త్రిభుజం ABCలో 13 సెం.మీ. పొడవు ఉన్న భుజానికి దాని ఎదుటి శీర్షం నుంచి గీచిన లంబం పొడవు కనుక్కోండి.

జ. 5, 12, 13 సెం.మీ. భుజాల పొడవులుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుంది. (∵$13^2 = 5^2 +12^2$)



AB =13 సెం.మీ., BC = 5 సెం.మీ.,

AC=12 సెం.మీ. అయినట్లు

ABC ఒక లంబకోణ త్రిభుజం అనుకోండి.

13 సెం.మీ. పొడవున్న భుజానికి గీసిన లంబం CD = p సెం.మీ. అనుకోండి.



ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి × ఎత్తు

$=\frac{1}{2}\times BC\times AC = \frac{1}{2}\times 5\times 12 = 30cm^2$


ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి×ఎత్తు

$=\frac{1}{2}\times AB\times CD = \frac{1}{2}\times 13\times p$

$\Rightarrow \frac{1}{2}\times 13\times p = 30 \quad \Rightarrow p = \frac{60}{13}$


= 4.6 సెం.మీ. (సుమారుగా)

5. కింది పటం నుంచి
i) pc= ab,
ii) $\frac{1}{p^2} = \frac{1}{a^2} + \frac{1}{b^2}$ అని చూపండి.



6. ఒక సమబాహు త్రిభుజంలో భుజాల వర్గాల మొత్తానికి 3 రెట్లు, ఆ త్రిభుజం మధ్య గతాల వర్గాల మొత్తానికి 4 రెట్లకు సమానమని చూపండి.

7. లంబకోణ త్రిభుజం ΔABCలో $\angle B = 90^\circ$ AD, CEలు మధ్యగత రేఖలు AC= 5 సెం.మీ., $AD = \frac{3\sqrt{5}}{2}$ అయితే CE విలువ కనుక్కోండి.



8. (a–1) సెం.మీ. 2√a సెం.మీ. (a+1) సెం.మీ. భుజాలుగా ఉన్న త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా?

9. 5 మీ, 12 మీ, 13 మీ. భుజాలుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా? కారణాలు చెప్పండి.

Affixation is the process of adding..



R. Srinivasa Rao
Senior Faculty, Hyderabad



డీఎస్సీ ఇంగ్లిష్ ప్రత్యేకం

AFFIXATION

An affix is used to alter the meaning or form of a word. It can be either a Prefix or a Suffix.

Definition: Affixation is the process of adding a morpheme - or affix - to a word to create either a different form of that word or a new word with a different meaning.

The two primary kinds of 'Affixation' are prefixation, the addition of a prefix, and suffixation, the addition of a suffix, while clusters of affixes can be used to form complex words.

Prefixes: A prefix is a letter or group of letters attached to the beginning of a word that partly indicates its meaning.

Prefix	*Meaning*	*Examples*
A	Not	Amoral, Apolitical, Atypical
Anti	Against, Opposite of	Antiseptic, Anti-American, Antinuclear, Anti climax, Antiaircraft, Antibody
Bi	Two	Bicycle, Bisect, Bilingual
Co	With, Together	Copilot, Co-worker, Coexist, Co-author
De	Down, Off	Devalue, Deactivate, Degrade, Delink
Dis	Opposite of	Ddisappear, Disagreeable, Disbar, Disagree, Dislike, Disobey
En	Put into, Cover with	Enclose, Entangle, Enslave, Encase
Ex	Former	Ex-president, Ex-serviceman
Hyper	Over, More, Beyond	Hyperactive, Hypersensitive, Hypercritical
Il, Im, In, Ir	Not, Without	Illegal, Illogical, Immoral, Immeasurable, Inconsiderate, Incurable, Irresponsible
Omni	All, Every	Omnivorous, Omniscient, Omnipotent, Omnipresent
Post	After	Postmortem, Posterior, Postscript
Tri	Three	Tricycle, Triangle, Triathlon
Over	Too much, Across	Over-confident, Over-populated
Un	Opposite	Unhappy, Unfair, Untrue
Vice	Next in rank	Vice-president, Vice-principal, Vice-chancellor, Vice-admiral

Note: The difference between prefixes and suffixes is that while prefixes do not change word class (noun to verb or adjective to noun) etc. suffixes mostly change the word class.

Previous and Model Questions

1. Identify the correct suffix for the words given below: *(AP TET - 2015)*

Word	*Suffix*
(a) Doubt	(i) ness
(b) High	(ii) ful
	(iii) ment

1) (a)-(ii), (b)-(iii)
2) (a)-(iii), (b)-(ii)
3) (a)-(ii), (b)-(i)
4) (a)-(iii), (b)-(iii)

A: (3)
Doubtful, Highness.

EXERCISE - I

1. Identify the correct suffixes for the words given below:

Word	*Suffix*
(a) Remark	(i) ise
(b) Discover	(ii) let
(c) Book	(iii) ify
(d) Popular	(iv) able
(e) Pure	(v) y

1) (a) - (ii), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (v)
2) (a) - (iv), (b) - (i), (c) - (ii), (d) - (iii), (e) - (v)
3) (a) - (iv), (b) - (v), (c) - (ii), (d) - (i), (e) - (iii)
4) (a) - (iv), (b) - (i), (c) - (v), (d) - (iii), (e) - (ii)

A: (3)

EXERCISE - II

1. Identify the correct suffixes for the words given below.

Word	*Suffix*
(a) Virtue	(i) ize
(b) Love	(ii) ive
(c) Terror	(iii) able
(d) Abuse	(iv) ful
(e) Thank	(v) ous

1) (a) - (v), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (ii)
2) (a) - (v), (b) - (iii), (c) - (i), (d) - (ii), (e) - (iv)
3) (a) - (iii), (b) - (iv), (c) - (i), (d) - (ii), (e) - (v)
4) (a) - (iii), (b) - (v), (c) - (i), (d) - (iv), (e) - (ii)

A: (2)

Suffixes: A suffix is a letter or group of letters added at the end of a word to make a new word.

1. The following adjectives get converted into nouns by adding certain suffixes which change the word class of the basic word.

Adjective	*Suffix*	*Noun*
Free	-dom	Freedom
Wise	-dom	Wisdom
Important	-ance	Importance
Permanent	-ence	Permanence
False	-hood	Falsehood
Active, Civil, Human, Real	-ity	Activity, Civility, Humanity, Reality
Dark, Happy, Mad	-ness	Darkness, Happiness, Madness
Hard	-ship	Hardship
Long, Strong	-th	Length, Strength

2. Here are some examples of a verb getting converted into a noun.

Verb	*Suffix*	*- Noun*
Leak	-age	Leakage
Shrink	-age	Shrinkage
Waste	-age	Wastage
Arrive, Refuse	-al	Arrival, Refusal
Accept, Appear	-ance	Acceptance, Appearance
Assist, Inhabit	-ant	Assistant, Inhabitant
Build, Meet, Teach	-ing	Building, Meeting, Teaching

3. Here are a few examples of a noun forming a new word which is also a noun.

Noun	*Suffix*	*Noun*
King	-dom	Kingdom
History	-ian	Historian
Hero	-ism	Heroism
Drama, Motor	-ist	Dramatist, Motorist

4.

Adjective	*Suffix*	*Verb*
Cheap, Deep, Sharp	-en	Cheapen, Deepen, Sharpen
Just, Pure	-ify	Justify, Purify

5.

Noun	*Suffix*	*Verb*
Length	-en	Lengthen
Strength	-en	Strengthen
Class	-ify	Classify
Apology	-ise	Apologise

6.

Noun	*Suffix*	*Adjective*
Comfort	-able	Comfortable
Culture	-al	Cultural
Element	-ary	Elementary
Point	-end	Pointed
Gold	-en	Golden
Beauty	-ful	Beautiful
Help	-ful	Helpful
Sense	-ible	Sensible

7.

Verb	*Suffix*	*Adjective*
Read	-able	Readable
Resist	-ant	Resistant
Digest	-ible	Digestible
Prohibit	-ive	Prohibitive


8.

Adjective	*Suffix*	*Adverb*
Happy	-ly	Happily
Foolish	-ly	Foolishly
Melodious	-ly	Melodiously
Great	-ly	Greatly
Artistic	-ly	Artistically

అంకెలు కలపండి రంగులు వేయండి




పక్కన కింద ఇచ్చిన బొమ్మల పేర్ల మొదటి అక్షరాలను వాటి పైన ఉన్న ఖాళీ గళ్లలో రాయండి. పక్కనే ఉన్న కొంగ పేరు ఇంగ్లీషులో వస్తుంది. కనుక్కోండి. →




కింద మధ్యలో ఉన్న రంగుల బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి. ↓





పైన ఉన్న A కింద ఉన్న Z దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి.


కింద ఇచ్చిన గుడ్డులోనుంచి వస్తున్న బాతు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



జవాబులు: కనుక్కోండి: Flamingo గుర్తించండి: F

నాన్నా చెప్పవా

సౌర మండలానికి అవతల అన్నీ పెద్ద గ్రహాలే ఉంటాయా?




మన సౌరమండలంలో సూర్యుని చుట్టూ నిర్దిష్ట కక్ష్యలలో పరిభ్రమిస్తూ 8గ్రహాలు, 166కు పైగా ఉపగ్రహాలు, కొన్ని మరుగుజ్జు గ్రహాలు, కొన్ని వేల కోట్ల సంఖ్యలో ఆస్టరాయిడ్లు, తోక చుక్కలు, ఉల్కలు వంటి ఖగోళ నిర్మాణాలు, ఇంకా అపారమైన నక్షత్ర ధూళి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. మన సౌరమండలానికి వెలుపల కూడా ఇతర నక్షత్రాల వద్ద ఇలాంటి ఖగోళ నిర్మాణాలు ఉండి ఉండవచ్చునని అంచనా వేసిన శాస్త్రజ్ఞులు, ఆ దిశగా, అంటే అలాంటి వాటి ఉనికిని కనుగొనే దిశగా తమ ప్రయత్నాలను ఏనాడో మొదలుపెట్టారు.

1995లో తొలిసారిగా సౌరమండలానికి వెలుపల వేరే నక్షత్రం చుట్టూ తిరిగే ఒక గ్రహాన్ని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనికి '51 Pegasi B' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా వేరే నక్షత్రాల చుట్టూ పరిభ్రమించే అలాంటి 200కు పైగా గ్రహాలను శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే ఇటీవల కనుగొన్న ఒక గ్రహాన్ని తప్పించి మిగతా వాటినన్నింటినీ పరోక్ష పద్ధతిలోనే కనుగొనడం జరిగింది. ఒక నక్షత్రం చుట్టూ పరిభ్రమించే ఒక గ్రహం దాని పరిభ్రమణంలో భాగంగా అప్పుడప్పుడూ ఆ నక్షత్రానికి అడ్డుగా వచ్చి, దాని కాంతిని కొంచెం మందగింప జేస్తుంది. సరిగ్గా దీనిని, ఇలాంటి మరి కొన్ని కారణాలను ఆధారంగా చేసుకునే శాస్త్రజ్ఞులు ఇతర నక్షత్రాలకు సంబంధించిన గ్రహాలను కనుగొంటున్నారు.

ఇప్పటి వరకు శాస్త్రజ్ఞులు కనుగొన్న ఇతర నక్షత్రాల గ్రహాలన్నీ మన గురుగ్రహం, లేదా అంతకన్నా ఎంతో పెద్దగా ఉండడం విశేషం. ఇటీవల శాస్త్రజ్ఞులు ప్రత్యక్ష పద్ధతిలో (ఫొటోల ద్వారా) కనుగొన్న ఓ గ్రహం మన గురుగ్రహం అంత పెద్దగా ఉండటమే గాక, దీనికి 8 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో వుంది.

ఏ నక్షత్రానికి చెందిన గ్రహాలైనా, మన సౌరమండలానికి చాలా దూరంగా (కొన్ని వేల కోట్ల మైళ్ళు) ఉండే కారణంగా కేవలం భారీ సైజులోను,, అధిక ద్రవ్యరాశితోను వుండే గ్రహాలు మాత్రమే మన కంటపడుతున్నాయని, మన సాంకేతిక విజ్ఞానం మరింత అభివృద్ధి చెందినప్పుడు సుదూర ప్రాంతాలలో ఉండే చిన్న చిన్న గ్రహాలను కూడా కనిపెట్టడానికి వీలవుతుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

కింద ఉన్న రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.





ఆది దంపతులకు ఆరుద్రోత్సవం

- ఘనంగా లింగోద్భవకాల అభిషేకం
- నంది వాహనంపై ఊరేగిన మల్లన్న
- ఉత్తర ద్వార దర్శనమిచ్చిన శ్రీశైలేశుడు



గ్రామోత్సవాన్ని ప్రారంభిస్తున్న అర్చకులు, అధికారులు

శ్రీశైలం:

ధనుర్మాస ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీశైల క్షేత్రంలో మంగళవా రం వైభవంగా వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా సోమవారం రాత్రి ప్రారంభమైన మహన్యాసపూర్వక లింగోద్భవకాల అభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉత్సవంలో మంగళవారం ఉదయం వేకువజామున శుప్రభాత మహామంగళహారతి సేవలను ఏకాంతంగా నిర్వహించారు. తెల్లవారుజామున 3 గంటలకు మంగళవాయిద్యాలు, 3.30కు సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తిని ఉత్తరముఖంగా వేంచేయింపజేసి ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత ఉత్తర ద్వారాన్ని తెరిచి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం వెలుపలకు తోడ్కొని వచ్చి ఆలయ ఉత్తర భాగంలో నందివాహనంపై కొలువుదీర్చారు. ప్రత్యేక పూజల తర్వాత 6 గంటలకు స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం ప్రారంభించారు. ఆలయ మహాద్వారం నుంచి రథవీధి ద్వారా నంది మండపం వరకు.. అక్కడ నుంచి బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు గ్రామోత్సవం కొనసాగింది. ఉభయదేవాలయాల అర్చకులు, వేదపండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

హోంగార్డ్స్ డీఎస్పీగా లక్ష్మినారాయణరెడ్డి



కర్నూలు: హోంగార్డ్స్ డీఎస్పీగా నియమితులైన లక్ష్మినారాయణరెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఒంగోలు ఏఆర్ డీఎస్పీగా పని చేస్తున్న ఈయనను కర్నూలు హోంగార్డు డీఎస్పీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన 1992లో కర్నూలు రేంజ్‌లో ఆర్ఎస్ఐ హోదాలో జాయిన్ అయ్యారు. 2001లో డీఎస్పీగా పదోన్నతి పొంది అనంతపురం పీటీసీ, ఇంటెలిజెన్స్ హైదరాబాద్, సీఆర్ హెడ్ క్వార్టర్‌లో విధులు నిర్వహించారు. గతంలో కర్నూలులో ఆర్ఐగా కూడా పని చేశారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం హోంగార్డ్స్ సదరన్ రీజియన్ కమాండెంట్ చంద్రమౌళి, ఎస్పీ గోపీనాథ్‌జట్టీ తదితరులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇప్పటి వరకు ఉన్న కృష్ణమోహన్‌ను పోలీసుశాఖ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించడంతో సోమవారం సాయంత్రమే ఆయన రిలీవ్ అయ్యారు.

రేపు దీన్‌దయాళ్ స్పర్ష్ స్కాలర్‌షిప్ క్విజ్

కర్నూలు (ఓల్డ్‌సిటీ): డిసెంబర్‌లో దీన్‌దయాళ్ స్పర్ష్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పోస్టల్ సూపరింటెండెంట్ కె.వి.సుబ్బారావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పాత బస్టాండు సమీప హెడ్‌పోస్టాఫీసు మేడపై ఉన్న డివిజనల్ కార్యాలయంలో పోటీలుంటాయన్నారు. హాల్ పర్మిట్లు ఇదే కార్యాలయంలో పొందవచ్చని తెలిపారు.

పల్లెల్లో ఆట పాటల సందడి

- జన్మభూమి సందర్భంగా సంప్రదాయ క్రీడాపోటీల నిర్వహణ
- డీఎస్‌డీఓ జగన్నాథరెడ్డి వెల్లడి

కర్నూలు (టౌన్) : 'జన్మభూమి-మాఊరు' సందర్భంగా పంచాయతీ, మండల, జిల్లాస్థాయిలో ఆటల పోటీలు నిర్వహిస్తామని డీఎస్‌డీఓ జగన్నాథరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంప్రదాయ క్రీడల్లో భాగంగా కర్రబిళ్ల, కోతి కొమ్మచ్చి, తొక్కుడుబిళ్ల, ఒప్పులకుప్ప- వయ్యారిభామ, బొంగరాళ్లు, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, క్యారమ్స్, చెస్, త్రోబాల్, తాడాట, అథ్లెటిక్స్ వంటి క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించాలని పీఈటీలు, క్రీడా సంఘాల ప్రతినిధులకు సూచించారు. 25 సంవత్సరాల్లోపు, 25 నుంచి 50 సంవత్సరాలు, 50 సంవత్సరాలు పైబడిన.. ఇలా మూడు విభాగాల్లో ఈ నెల 11వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 6.30 గంటల నుండి 7.30 గంటల వరకు ఈ పోటీలు నిర్వహించాలన్నారు. ఈ నెల 7న కర్నూలులో 5 కే రన్ ఉంటుందన్నారు. మొదటి పది స్థానాల్లో నిలిచిన విజేతలకు రూ. 10 వేలు రూ. 7, 500, రూ. 5 వేలు, రూ. 3 వేలు, 2 వేలు, రూ. 1500, రూ. 1000, రూ. 800, రూ. 500, రూ. 300 ప్రకారం నగదు బహుమతులుంటాయన్నారు. ఇతర వివరాల కోసం ఫోన్(08518-22519)లో సంప్రదించాలన్నారు.



Praja Sankalpa Yaatra

అన్నను చూడాలని..


ఆయిల్ ట్యాంకర్‌పైకి ఎక్కిన అభిమానులు

అభిమాన రథం


బస్సుపై నుంచి అభివాదం చేస్తూ..

కొండంత సంతోషం


వాల్మీకిపురం సమీపంలో...

గూడు కట్టిన ఆప్యాయత


జననేతను చూసేందుకు భవనంపైకి చేరుకున్న ప్రజలు


వెల్లివిరిసిన ఆనందం..


అవ్వకు ఓదార్పు..



భరోసానిస్తూ..


బాదంపప్పును స్వీకరిస్తూ..


ఊరికి పండగొచ్చింది.. వాల్మీకిపురంలో స్వాగత తోరణాలు


ధైర్యాన్నిస్తూ..

బ్రహ్మరథం.. వాల్మీకిపురంలో రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు, అభిమానులు



అలుపెరుగని అడుగులు

ఉద్యోగ భద్రత లేని ఉపాధ్యాయులు
వేతన అగచాట్లతో సంఘమిత్రలు
గిట్టుబాటు ధరలేని రైతులు
హంద్రీ–నీవా కోసం ఎదురు చూస్తున్న జనాలు
జననేతను కదిలించిన పడమట అంశాలు

అలుపెరుగని యాత్రలో..
50 రోజుల ప్రయాణంలో..
700 కిలోమీటర్లు దాటిన తరుణంలో..
జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు.
ప్రజాసంకల్ప యాత్రికుడు జగన్‌మోహన్‌రెడ్డికి
మంగళవారం బ్రహ్మరథం పట్టారు.


పూలవాండ్లపల్లె శివారులో వినతులు అందుకుంటూ..


అన్నయ్యతో ఆత్మీయ సెల్ఫీ


సమస్యలు తెలుసుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అన్నదాత నవ్వాలి..
కాశీరావు పేటలో జననేత వెంట నడుస్తున్న రైతన్న

ఆనంద హేల


వాల్మీకిపురం సమీపంలో అభిమానుల సందడి

మమతానురాగం


జగనన్నను కలసిన అక్కాచెల్లెమ్మలు


ఆత్మీయ స్పర్శ.. జననేతతో కరచాలనం చేస్తూ..


అన్నొస్తున్నాడని.. వాల్మీకిపురంలో స్వాగతం పలికేందుకు నిరీక్షణ

కష్టాలు తెలుసుకుంటూ..


వాల్మీకిపురంలో సమస్యలు విన్నవిస్తున్న సోదరి

తీపి జ్ఞాపకం


జననేతతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

అక్షర స్వాగతం


అన్నయ్యకు పూల స్వాగతం

ఆత్మీయ పలకరింపు


కాశిరావుపేటలో అక్కాచెల్లెమ్మలను పలుకరిస్తూ..

హద్దులు దాటిన అభిమానం


జననేతతో కర్ణాటక రాష్ట్ర బస్సు కండక్టర్

ఉద్యోగ భద్రత కల్పించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో (ఏపీఆర్ఎస్) కాంట్రాక్టు రిసోర్స్ టీచర్స్ (సీఆర్టీ)గా పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వాల్మీకిపురానికి చెందిన అరుణకుమారి, సోఫియాబేగం తదితరులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురం వద్ద వారు ఆయనను కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఆర్టీలకు బేసిక్ వేతనాలు ఫిక్స్ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో ఉన్న 76 గురుకుల పాఠశాలల్లో 236 మంది సిబ్బంది 2001 నుంచి సీఆర్టీలుగా పనిచేస్తున్నారని, తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని వాపోయారు.– చిత్తూరు అర్బన్



జననేతను చూడాలని..

వాల్మీకిపురంలో సురేష్‌కు చిన్న హోటలే జీవనాధారం. రెండు నెలల క్రితం మధుమేహ వ్యాధి ఎక్కువ కావడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరులోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో అతని కుడికాలును వైద్యులు తొలగించారు. అక్కడే చికిత్స పొందుతున్న సురేష్‌కు మంగళవారం తమ ఊర్లోకి జననేత వస్తున్నారని తెలిసింది. ఒక్కసారైనా తమ అభిమాన నాయకుడు జగన్ మోహన్‌రెడ్డిని చూడాలని నిశ్చయించుకున్నాడు. కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెంచి సోమవారమే ఇంటికి చేరుకున్నాడు. జగనన్నను కలిసి తన ముచ్చట తీర్చుకున్నాడు. ఇది తన జీవితంలో చిరకాలం గుర్తుండిపోతుందని సంతోషం వ్యక్తం చేశాడు.



దేశయ్య సంతోషం!

"నేను పుట్టు గుడ్డివాడిని. జనాల బాధల్ని తెలుసుకునేందుకు ఎక్కడి నుంచో జగనన్న వస్తా ఉండాడని తెలుసుకున్నా. ఆయన్ను ఎట్టా చూడలేను. కనీసం ఆ సామి గొంతు వింటే సాలనుకున్నా. కానీ అన్న నన్ను తాకినాడు. నాతో మాట్లాడినాడు. నా బాగోగులు అడిగినాడు. ఇంతకన్నా ఏం కావాలి సామీ.." అంటూ వాల్మీకిపురానికి చెందిన దేశయ్య తన సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఆయన తన పిన్ని ఈశ్వరమ్మతో కలిసి రోడ్డు పక్కన నిలబడి జననేత కోసం ఎదురు చూస్తున్నాడు.. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అటువైపు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి తన దగ్గరకు వచ్చి హత్తుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆయన పట్టరాని ఆనందానికి లోనయ్యారు.



పరిహారం ఇవ్వలేదన్నా

"అన్నా.. మాకుండేదే 30 గుంటలు. పొలాల్లో రోడ్డు వేయాలి.. భూములు తీసుకుంటామని అధికారులు నోటీసులిచ్చారన్నా. భూమికి ఎంత పరిహారం ఇస్తారు.. ఎప్పుడిస్తారు..? అని కూడా చెప్పలేదు.." అంటూ మదనపల్లె రూరల్ మండలంలోని అండవారి పల్లెకు చెందిన సుజాత తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పూలవాండ్లపల్లె సమీపంలో వారు జననేతను కలిశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పంట పొలాలు తీసుకుంటున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా తమకు మరెక్కడైనా భూములతో పాటు పరిహారం కూడా ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.



ఊరి చివరనే పూరిపాకలు

'సామీ మాది ఊరి బయట ఉన్న ఎస్సీ కాలనీ. పదిహేనేళ్లకు పైగా ఇక్కడే ఉన్నాం. రోడ్లు లేవు. నీళ్లు రావు. చాలా మందికి సొంతిళ్లు కూడా లేవు' అంటూ మదనపల్లె రూరల్‌కు చెందిన సుగుణ ఇతర మహిళలు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా తమ ఊరి చివర వేచి ఉన్న మహిళల్ని జగన్‌మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కొంత దూరం ఆయనతో కలసి నడిచిన మహిళలు గ్రామంలోని సమస్యల్ని వివరించారు. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలన్నారు.

